www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

## అత్త బంగారంపై కన్నేసిన అల్లుడు



3

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 32 | శనివారం | 14 - 06 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## వాళ్లను కలిసి ధైర్యం చెప్పా..



– విమాన ప్రమాదంపై ప్రధాని మోదీ

తొలిఅడుగు, అహ్మదాబాద్ విమాన ప్రమాదం కారణంగా గాయపడి ఆస్పత్రిపాలైన వారిని, విమాన ప్రమాదం నుంచి బయటపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఏకైక వ్యక్తి రమేశ్ బిశ్వాస్ కుమార్‌ను ప్రధాని నరేంద్రమోదీ శుక్రవారం ఉదయం పరామర్శించారు. ఉదయం అహ్మదాబాద్‌కు

2

## 200 యుద్ధ విమానాలు.. 330 బాంబులు..



– వీడియో రిలీజ్ చేసిన ఇజ్రాయిల్ మిలిటరీ

తొలిఅడుగు, టెహ్రాన్ : ఇజ్రాయిల్‌పై ప్రతీకార దాడికి దిగింది ఇరాన్. సుమారు వంద డ్రోన్లతో ఇరాన్ అటాక్ చేసినట్లు ఇజ్రాయిల్ పేర్కొన్నది. ఆ దాడులను తిప్పికొట్టేందుకు సన్నద్ధం అయినట్లు ఇజ్రాయిల్ తెలిపింది. శుక్రవారం తెల్లవారుజామున ఇరాన్‌పై ఇజ్రాయిల్ ఆకస్మిక దాడికి పాల్పడింది. అణ్వాయుధ కేంద్రాలు, అణు


2

## మాజీ సీఎం విజయ్ రూపానీతో మోదీ జ్ఞాపకాలు, కుటుంబానికి పరామర్శ



తొలిఅడుగు, ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్ మాజీ సీఎం విజయ్‌భాయ్ రూపానీ కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. నిన్న జరిగిన ఘోర విమాన ప్రమాదంలో అసువులు బాసిన వాళ్లలో విజయ్ రూపానీ కూడా ఉన్న సంగతి తెలిసిందే. ప్రమాదం నేపథ్యంలో ఇవాళ గుజరాత్ వెళ్లిన ప్రధాని మోదీ ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల యోగక్షేమాలు అడిగారు. అనంతరం విజయ్ రూపానీ ఇంటికివెళ్లి కుటుంబసభ్యులతో తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా పీఎం

2



## భారత్ నుంచి అమెరికాకు ఐఫోన్ ఎగుమతులు

తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: అమెరికా–చైనా మధ్య కొనసాగుతున్న వాణిజ్య యుద్ధం, ప్రపంచ సరఫరా గొలుసు సమీకరణాల్లో కీలక మార్పులకు దారితీస్తోంది. చైనా ఉత్పత్తులపై అగ్రరాజ్యం విధించిన భారీ సుంకాల సెగ, ఇప్పుడు ప్రముఖ టెక్నాలజీ దిగ్గజం యాపిల్‌ను తాకింది. ఈ పరిణామాల

2 లో..



## ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్తను అందించింది. ఉద్యోగుల కరవు భత్యాన్ని (డీఏ) 3.64 శాతం పెంచుతూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శుక్రవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన ఈ డీఏ 2023 జనవరి 1వ తేదీ నుంచే వర్తిస్తుందని ప్రభుత్వం ఉత్తర్వులలో స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కొంతకాలంగా డీఏ పెంపు కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తాజాగా పెంచిన 3.64 శాతం డీఏతో ఉద్యోగుల మూల వేతనంపై అదనపు భత్యం కలవనుంది.

## ఆ వార్తల్లో వాస్తవం లేదు



తొలిఅడుగు, హైదరాబాద్ : పాతబస్తీలో మెట్రో రైల్ పనులపై హైకోర్టు స్టే ఇచ్చిందంటూ గత కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారాన్ని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఖండించారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని తేల్చి చెప్పారు. మెట్రో పనులపై హైకోర్టు ఎటువంటి స్టే ఆర్డర్ ఇవ్వలేదని ఆయన

2లో..

# వారంలో సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్

## సర్పంచ్ ఎన్నికలపై మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు



తొలిఅడుగు, హైదరాబాద్ ప్రతినిధి : స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. ఈ క్రమంలోనే లోకల్ బాడీ ఎన్నికలపై తాజాగా మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇవాళ మహబూబాబాద్ జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలను జూలైలో నిర్వహించ బోతున్నామని, ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ వారంలో విడుదల కానుందని చెప్పారు. ఈ ఎన్నికల్లో అన్ని జీపీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని, అందుకోసం పార్టీలో కొత్త, పాత నేతలు అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరూ సమిష్టిగా పని చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

## ముఖ్యమంత్రి పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

- వివాదాస్పద భూమిలో ఉన్న సొసైటీ గదిని జేసీబీతో కూల్చివేశారని ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన గచ్చిబౌలి పోలీసులు –తదుపరి విచారణ ఈ నెల 20కి వాయిదా





తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధించిన ఒక పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. తొమ్మిదేళ్ల క్రితం గోపన్‌పల్లిలోని వివాదాస్పద భూమిలో ఉన్న సొసైటీ గదిని జేసీబీతో కూల్చివేశారని, కులం పేరుతో దూషించారని రేవంత్ రెడ్డితో పాటు ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మణ్‌పై పెద్దిరాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. దీనిపై అప్పట్లో గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై పెద్దిరాజుకు నోటీసులు జారీ చేసిన హైకోర్టు తదుపరి విచారణను ఈ నెల 20వ తేదీకి వాయిదా వేసింది.

# ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాల దందా



- కార్పొరేట్ విద్యాసంస్థల నిలువు దోపిడీ
- పాఠశాలలకు సమీపంలోనే అద్దెకు గదులు
- యథేచ్ఛగా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న సిబ్బంది.
- ప్రభుత్వ ఆదేశాలు పట్టించుకోని యాజమాన్యం

తొలిఅడుగు, ప్రధాన ప్రతినిధి :తెలంగాణ రాష్ట్రంలో పలు ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాల దందా కొనసాగుతోంది. పుస్తకాల పేరిట విద్యార్థుల తల్లిదండ్రులపై పాఠశాలల యాజ మాన్యాలు వేలకు వేలు ఫీజుల భారం మోపుతున్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. పుస్తకాల ధరలపై విద్యార్థుల తల్లిదండ్రుల ప్రశ్నించినా.., మా రేటింతే ఇకపై మీ ఇష్టం అని చెబుతున్నారని వారు వాపోతున్నారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో మెరుగైన విద్యతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల చదువు కోసం ఎంతైనా వెచ్చించి నాణ్యమైన విద్యను అందించేందుకు పోటీ పడుతున్నారు. ఈ పోటీనే ప్రైవేటు పాఠశాలల పాలిట కల్ప తరవుగా మారుతోంది. ఓ వైపు ఫీజులు మోత మోగిస్తుండగా మరో పుస్తకాల కొనుగోలు పేరుతో అదనపు భారం మోపుతున్నారు. జిల్లాలో చాలా పాఠశాలలో మౌలిక వసతుల లేమి.., విద్యార్థులకు సరిపడా ఆటస్థలాల కొరత, తరగతి గదుల కొరత ఉంది. అయినప్పటికీ, అధికారులు మాత్రం ఆ వైపు కన్నెత్తి చూసిన పాపాన పోవడం లేదు.ఇలా అరకొర వసతులతో పాఠశాలలు నిర్వహిస్తున్నా.., ఫీజుల వసూళ్లలో మాత్రం పోటీపడి మరి వసూలు చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు పుస్తకాల దోపిడి అదనంగా ఉంటోంది. పాఠ్యపుస్తకాలకు, నోటు పుస్తకాలకు గంపగుత్తగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల విద్యార్థుల

2లో..

## ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాల దందా



మొదటిపేజీ తరువాయి తల్లిదండ్రులను నగదు వసూలు చేస్తున్నాయి. పుస్తకాల కొనుగోలు ధరల కంటే రెట్టింపు ధరలను వసూలు చేయడం గమనార్హం.దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. ఒకరిద్దరూ ఫిర్యాదు చేసిన తర్వాత తమ పిల్లలను పాఠశాల యాజమాన్యాలు వేధిస్తాయోమన్న ఆందోళన నెలకొంది.

## వాళ్లను కలిసి ధైర్యం చెప్పా..

మొదటిపేజీ తరువాయి వెళ్లిన ప్రధాని మోదీ.. ప్రమాద స్థలికి వెళ్లి పరిశీలించారు. అనంతరం సివిల్ హాస్పిటల్‌కు వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. విమానం గురువారం మధ్యాహ్నం బీజే మెడికల్‌కు చెందిన యూజీ మెస్ బిల్డింగ్‌పైపడి కూలిపోయింది. ఈ ప్రమాదంలో విమానంలోని 242 మందికిగాను 241 మంది మరణించారు. రమేశ్ బిశ్వాస్ అనే ఒక వ్యక్తి మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. అతనిప్పుడు అహ్మదాబాద్‌లోని సివిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అదేవిధంగా ప్రమాద సమయంలో విమానం ఢీకొట్టిన బిల్డింగులో ఉన్న పలువురు కూడా మరణించారు. మరికొంత మంది గాయపడ్డారు. వాళ్లు కూడా అహ్మదాబాద్‌లోని సివిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఉదయం ఆస్పత్రికి వెళ్లిన ప్రధాని మోదీ వారిని పరామర్శించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో బాధితులకు, బాధితుల కుటుంబాలకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. యావత్ భారత దేశం బాధితులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటోందని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు చేశారు.

## 200 యుద్ధ విమానాలు.. 330 బాంబులు..

మొదటిపేజీ తరువాయి శాస్త్రవేత్తలను, సీనియర్ మిలిటరీ వ్యక్తులను ఇజ్రాయిల్ టార్గెట్ చేసింది. అయితే తమ ఆపరేషన్ సక్సెస్ అయినట్లు ఇజ్రాయిల్ వెల్లడించింది. అణ్వాయుధులను ఇరాన్ డెవలప్ చేస్తున్నట్లు ఇజ్రాయిల్ ఆరోపించింది. ఇజ్రాయిల్ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాల వీడియోను ఐడీఎఫ్ రిలీజ్ చేసింది. ఇరాన్‌పై జరిగిన దాడుల్లో సుమారు 200 ఐఏఎఫ్ విమానాలు పాల్గొన్నట్లు ఇజ్రాయిల్ మిలిటరీ చెప్పింది. ఆ ఫైటర్ విమానాలు సుమారు 330 బాంబులను జార విడిచాయి. సుమారు వంద ప్రదేశాల్లో వాటిని పేల్చినట్లు ఇజ్రాయిల్ పేర్కొన్నది. ఇజ్రాయిల్ విమానాలకు చెందిన వీడియోను రిలీజ్ చేశారు. ఇరాన్ ప్రయోగించిన డ్రోన్లు ఇజ్రాయిల్‌కు చేరుకునేందుకు కొన్ని గంటల సమయం పట్టనున్నది.

## భారత్ నుంచి అమెరికాకు ఐఫోన్ ఎగుమతులు




నేపథ్యంలో, యాపిల్ సంస్థ తన ఉత్పత్తి వ్యూహంలో కీలక మార్పులు చేస్తూ, అమెరికాకు 'మేడ్ ఇన్ ఇండియా' ఐఫోన్లను భారీగా ఎగుమతి చేస్తోంది. చైనాకు ఇది ఒకరకంగా గట్టి దెబ్బేనని చెప్పాలి.

**– అమెరికా మార్కెట్‌కు భారత ఐఫోన్ల జోరు**

గతంలో భారత్ లో తయారైన ఐఫోన్లను యాపిల్ సంస్థ నెదర్లాండ్స్, యూకే వంటి ఐరోపా దేశాలకు ఎక్కువగా ఎగుమతి చేసేది. ఇప్పుడు చైనాపై అమెరికా టారిఫ్ లు పెంచడంతో యాపిల్ కూడా అందుకు అనుగుణంగా ప్లాన్ మార్చింది. భారత్ లో తయారైన ఐఫోన్లను అమెరికాకు రికార్డు స్థాయిలో ఎగుమతి చేస్తోంది. గణాంకాల ప్రకారం, ఈ ఏడాది మార్చి నుంచి మే నెల మధ్య భారత్ నుంచి ఎగుమతి అయిన మొత్తం ఐఫోన్లలో ఏకంగా 97 శాతం అమెరికా గడ్డపైనే అడుగుపెట్టడం గమనార్హం. దీని విలువ సుమారు 3.2 బిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ. 26,600 కోట్లు). ప్రత్యేకించి మార్చి నెలలో 1.3 బిలియన్ డాలర్లు, మే నెలలో 1 బిలియన్ డాలర్ల విలువైన భారతీయ ఐఫోన్లు అమెరికాకు చేరాయి. ఈ దూకుడు ఇంతటితో ఆగలేదు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి ఐదు నెలల్లోనే (జనవరి–మే) అమెరికాకు జరిగిన ఐఫోన్ల ఎగుమతుల విలువ 4.4 బిలియన్ డాలర్లకు (సుమారు రూ. 36,600 కోట్లు) చేరింది. ఇది గత ఏడాది (2024) మొత్తం ఎగుమతులైన 3.7 బిలియన్ డాలర్ల రికార్డును ఇప్పటికే అధిగమించడం, పరిస్థితి తీవ్రతకు, యాపిల్ వ్యూహాత్మక మార్పుకు అద్దం పడుతోంది. చైనా నుంచి దిగుమతి అయ్యే ఐఫోన్లపై అధిక సుంకాల భారం పడుతుండటంతో, యాపిల్ ఈ ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుంది.

## మాజీ సీఎం విజయ్ రూపానీతో మోదీ జ్ఞాపకాలు, కుటుంబానికి పరామర్శ

మొదటిపేజీ తరువాయి సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా పీఎం మోదీ.. విజయ్‌భాయ్ మన మధ్య లేరనేది ఊహించలేనిదన్నారు. తనకు దశాబ్దాలుగా ఆయన తెలుసన్న మోదీ.. భుజం భుజం కలిపి.. తామిద్దరం కలిసి పనిచేశామని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అత్యంత సవాలుతో కూడిన సమయాల్లో కూడా విజయ్‌భాయ్ వినయపూర్వకంగా కష్టపడి పనిచేసేవారని మోదీ అన్నారు. పార్టీ సిద్ధాంతానికి దృఢంగా కట్టుబడి ఉండేవారని, ఉన్నత స్థాయికి ఎదిగి, వివిధ బాధ్యతలను నిర్వహించి, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఎంతోశ్రద్ధాశక్తులతో సేవలందించారని మోదీ కీర్తించారు. రాజ్‌కోట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అయినా, రాజ్యసభ ఎంపీగా అయినా, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా అయినా, క్యాబినెట్ మంత్రిగా, రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా అయినా, ఆయనకు కేటాయించిన ప్రతి బాధ్యతలోనూ ఆయన ఎల్లప్పుడూ ఒక ప్రత్యేకమైన ప్రతిభను కనబరిచారని మోదీ చెప్పారు. విజయ్‌భాయ్ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనతో కలిసి పనిచేసే అవకాశం తనకు లభించిందని, గుజరాత్ అభివృద్ధి ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఆయన అనేక చర్యలు తీసుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. వాటిలో 'ఈజ్ ఆఫ్ లివింగ్' ముఖ్యమైనదని చెప్పారు. ఆయనతో జరిగిన సమావేశాలు, చర్చలు ఎల్లప్పుడూ గుర్తుండి పోతాయని మోదీ బాధాతప్త హృదయంతో అన్నారు. ఓం శాంతి.. అంటూ మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ఆ వార్తల్లో వాస్తవం లేదు..

ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు. యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ దాఖలు చేసిన పిల్‌కు ప్రతిస్పందనగా హెచ్ఏఎంఎల్ హైకోర్టుకు గతంలో దాఖలు చేసిన కౌంటర్‌లో, పాతబస్తీలో ఏ వారసత్వ నిర్మాణాన్ని తాకడం లేదా కూల్చివేయడం జరగదని విన్నవించినట్టు ఆయన వెల్లడించారు. చార్మినార్, ఫలక్ నుమా చారిత్రాత్మక నిర్మాణాలు మెట్రో రైల్ అలైన్మెంట్‌కి దూరంగా ఉన్నాయని అఫిడవిట్ లో పేర్కొన్నట్టు ఆయన తెలిపారు. ఎటువంటి పురాతన కట్టడాలను, ప్రాంగణాలను తాకడం లేదా కూల్చివేయడం జరిగే ప్రసక్తే లేదని హెచ్ఏఎంఎల్ తరఫున అదనపు అడ్వకేట్ జనరల్ శ్రీ ఇమ్రాన్ ఖాన్ న్యాయస్థానానికి హామీ ఇచ్చారని ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఆ తరువాత పిటిషనర్, హెచ్ఏఎంఎల్ అదనపు అఫిడవిట్లు, కౌంటర్ అఫిడవిట్లను దాఖలు చేశారన్నారు. కొన్ని రోజుల క్రితం పిటిషనర్ దాఖలు చేసిన తాజా అదనపు అఫిడవిట్లకు అదనపు అడ్వకేట్ జనరల్ హెచ్ఏఎంఎల్ తరఫున తన ప్రతిస్పందనను దాఖలు చేయడానికి కొంత సమయం కోరారని ఆయన చెప్పారు. హైకోర్టు సమగ్రమైన కౌంటర్ దాఖలు చేయడానికి 3 వారాల సమయం ఇచ్చిందని..మధ్యంతర ఉపశమనం ఏదైనా ఇదివరకు ఇచ్చి ఉంటే, తదుపరి విచారణ తేదీ వరకు అది అమలులో ఉంటుందని మాత్రమే హైకోర్టు తన ఉత్తర్వులలో పేర్కొందని ఆయన వివరించారు.

హైకోర్టు ఆదేశాలను వక్రీకరిస్తూ కొందరు సోషల్ మీడియా, మీడియాలో తప్పుడు సమాచారం అందిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభావిత ఆస్తుల యజమానులకు ఇచ్చే కన్సెంట్ అవార్డుల ఆధారంగా సముచితమైన పరిహారం చెల్లించిన తర్వాతే ప్రైవేట్ భవనాల కూల్చివేత పనులు జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. పాతబస్తీలో నిర్మాణాల కూల్చివేతలో ఉన్న సవాళ్లను వివరిస్తూ, ఒకదానికొకటి అనుకోని ఉన్న భవనాలు, సంక్లిష్టంగా ముడిపడిన విద్యుత్, టెలికాం, ఇతర కేబుల్ వైర్లు ఉండటంతో, హెచ్ఏఎంఎల్ ఇంజినీర్లు, అధికారులు రాత్రిపూట ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా వారసత్వ కట్టడాలను మినహాయించి మిగిలిన ప్రభావిత ఆస్తులను జాగ్రత్తగా కూల్చివేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. మెట్రో విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేయడానికి వారు రాత్రింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. కన్సెంట్ అవార్డులకు అంగీకరించేలా ప్రభావిత ఆస్తుల



మొదటిపేజీ తరువాయి

యజమానులను ఒప్పించడంలో హెచ్ఏఎంఎల్ అధికారులు, ముఖ్యంగా మహిళా అధికారులు చేస్తున్న కృషిని ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి అభినందించారు.

పాతబస్తీ వాసులు ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలన్న ఆకాంక్షతో ఉత్సాహంగా తమ సహకారాన్ని అందించడం పట్ల మెట్రో ఎండీ కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు నిర్లక్ష్యానికి గురైన పాతబస్తీలో, మెట్రో రైల్ ప్రాజెక్టు పనుల ప్రగతిపై వారంతా సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు. ఇప్పటివరకు దాదాపు 311 ఆస్తులను స్వాధీనం చేసుకున్నామని, సహాయ పునరావాస నష్టపరిహారం కింద వాటి యజమానులకు ఇప్పటి వరకు రు. 283 కోట్లు పంపిణీ చేశామని ఆయన తెలిపారు.

## అత్త బంగారంపై కన్నేసిన అల్లుడు

తొలిఅడుగు, హైదరాబాద్ : వరంగల్ జిల్లా గీసుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్తంభంపల్లి గ్రామంలో ఈనెల 7 తేదీన జరిగిన వృద్ధురాలి హత్య సంచలం సృష్టించింది. ఇంట్లో ఒంటరిగా ఉన్న స్వరూప అనే వృద్ధురాలు దారుణ హత్యకు గురైంది. ఇనుప డంబెల్స్‌తో ఆమె తలపై మోదీ అతికిరాతకంగా చంపారు. హత్య అనంతరం వృద్ధురాలి ఒంటిపై ఉన్న బంగారంతో పాటు, ఇంట్లోని బంగారం, వెండి ఆభరణాలు నగదు మొత్తం లూటీ చేశారు. ఇక స్థానికుల సమాచారంతో ఘటనపై కేసు నమోదు చేసుకున్నారు పోలీసులు. ఈ మర్డర్ మిస్టరీని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గీసుకొండ పోలీసులు కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే నిందితున్ని పట్టుకున్నారు. టెక్నాలజీ ఆధారంగా నిందితుని గుర్తించి అరెస్ట్ చేశారు. పోలీసుల విచారణలో కీలక విషయాలు వెలుగు చూశాయి. ఆ వృద్ధురాలిని హత్య చేసింది సొంత మేనల్లుడే అని గుర్తించిన పోలీసులు కంగుతిన్నారు. వరంగల్ లోని మట్వాడలో రాజీవ్ కాలనీలో నివాసం ఉంటున్న ప్రణయ్ అనే వ్యక్తి ప్రయివేట్ ఉద్యోగం జీవనం సాగించేవాడు.

జల్సాలకు అలవాటు పడిన సంజయ్ డబ్బుల కోసం మేనత్త బంగారంపై కన్నేశాడు. ఎలాగైన ఆమె వద్ద ఉన్న నగలను కాజేయాలని ప్లాన్ చేశాడు. హత్యకు ముందురోజు తన అత్త వద్దకు వచ్చిన ప్రణయ్ ప్లాన్ ప్రకారం అత్తతో ఆప్యాయంగా గడిపాడు. ఆ తర్వాత ఆమెను హత్యచేసి ఎవరో ప్రొఫెషనల్ దొంగలు హత్య చేసినట్టుగా సీన్ క్రియేట్ చేశాడు. హత్య అనంతరం తన మేనత్త ఒంటి పై ఉన్న బంగారంతో పాటు, ఇంట్లోని బంగారం అంతా దోచుకొని పారిపోయాడు. అయితే, ఎంతటి తెలివితేటలు ఉన్న వారైన ఎక్కడో ఒకచోట తప్పుచేసి దొరికిపోతారు. ఇక్కడ కూడా ఇదే జరిగింది. ఇలానే తాను చేసిన కొన్ని తప్పులతో పోలీసులకు దొరికి పోయాడు సంజయ్. నెట్వర్క్ ఆధారంగా టాస్క్ ఫోర్స్ పోలీసులు, గీసుకొండ మహేందర్,



ఆయన టీమ్ చాకచక్యంగా నిందితుని పట్టుకున్నారు. మృతురాలి సొంత మేనల్లుడే హంతకుడని తేల్చారు. దీంతో అతని వద్ద నుంచి 17 తులాల బంగారం, వెండి, కొంత నగదు రికవరీ చేశారు. నిందితునిపై మర్డర్ కేసు నమోదుచేసి రిమాండ్ కు తరలించారు. నిందితున్ని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ అభినందించారు.

## నిత్యం తాగొచ్చిన తల్లిని వేధిస్తున్న తండ్రి.. తల్లి బాధ చూడలేక..

తొలిఅడుగు, డెస్క్ : మద్యాపాన వ్యసనం ఎన్నో జీవితాల్లో విషాదాన్ని నింపుతుంది. మద్యానికి అలవాటైన వ్యక్తులు తమ పచ్చని కాపురాల్లో వారే నిప్పులు పోసుకుంటున్నారు. మద్యానికి బానిసై కొందరు కుటుంబాలను వదిలేస్తుంటే, మరికొందరు కట్టుకున్న భార్యలను అనుమానిస్తూ వాళ్లను వేధింపులకు గురిచేస్తున్నారు. తాగాజా ఇలాంటి ఘటనే చిత్తూరు జిల్లాలో వెలుగు చూసింది. మద్యానికి బానిసైన తండ్రి తరచూ తాగి వచ్చి తల్లిని అనుమానిస్తూ, వేధించడాన్ని చూసి భరించలేక పోయయిన కొడుకు కన్న తండ్రిని హత్య చేసి పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. చిత్తూరులోని సంతపేట లెనిన్ నగర్ కాలనీలో ఉంటున్న వెంకట్ రెడ్డికి భార్య ఇద్దరు కొడుకులు ఉన్నారు. దాదాపు 50 ఏళ్లు పైగానే వయస్సున్న వెంకట రెడ్డి వృత్తి రీత్యా లారీ డ్రైవర్. వెంకట్ రెడ్డి భార్య సరస్వతి, మోహన్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి ఇద్దరు కొడుకులు ఉండగా పెద్దకొడుకు మోహన్ రెడ్డి కూడా లారీ డ్రైవర్. రెండో కొడుకు సోమశేఖర్ రెడ్డి మెడికల్ షాప్ లో పనిచేస్తున్నాడు. లారీ డ్రైవర్ గా ఉంటూ మద్యానికి బానిసైన వెంకట్ రెడ్డి భార్యపై అనుమానంతో నిత్యం గొడవపడేవాడు. మద్యం మత్తులో తల్లిపై చిందులు వేస్తున్న తండ్రి వెంకట రెడ్డి తీరును వారిస్తూ వచ్చిన ఇద్దరు కొడుకులు గతంలో తండ్రిపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. వెంకట్ రెడ్డికి పోలీసులు అప్పట్లో కౌన్సిలింగ్ కూడా ఇచ్చి పంపారు. అయినా తండ్రి వెంకట్ రెడ్డి తీరులో ఎలాంటి మార్పు రాలేదు, ఎప్పటిలాగానే నిత్యం తాగి వచ్చి తల్లి సరస్వతి చిత్రహింసలకు గురిచేస్తుండడాన్ని చూసి కొడుకులు భరించలేక పోయారు. మద్యం మత్తులో తండ్రి పైశాచికత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని భావించారు. అయితే రెండు రోజుల క్రితం ఫుల్లుగా తాగి వచ్చిన వెంకట్ రెడ్డి ఎప్పటి లాగానే కత్తి పట్టుకుని భార్య సరస్వతిని బెదిరించడం స్టార్ట్ చేశాడు. అది చూసిన చిన్న కొడుకు సోమశేఖర్ రెడ్డి సహనం కోల్పోయి తండ్రి వద్ద ఉన్న కత్తి లాగేసుకొని తండ్రి వెంకట రెడ్డి ముఖంపై కత్తితో నరికాడు.

# నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల వ్యాపారం.

- మున్సిపల్ కమిషనర్ కు వినతి.
- బుక్స్ లు, బ్యాగులు, యూనిఫాంల అక్రమ విక్రయాలను అరికట్టండి.
- పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ కమిటీ డిమాండ్.




తొలిఅడుగు, చేవెళ్ల : చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రైవేటు విద్యాసంస్థల బుక్స్, బ్యాగులు ,యూనిఫాం అక్రమ విక్రయాలను, విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని పీడీఎస్ యు నాయకులు డిమాండ్ చేశారు. దానితోపాటు ఎటువంటి ట్రేడింగ్ లైసెన్స్ , లేకుండా సెట్టర్లోన్ పెడుతూ నిబంధనలకు విరుద్ధంగా అధిక రేట్లకు నోటు పుస్తకాలు ,పుస్తకాలు అమ్మిస్తున్న ప్రైవేటు స్కూల్ యజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. షాప్ లను వెంటనే సీజ్ చేయాలన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్ యు ) తరపున మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ రావు కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కే . రాజేష్ మాట్లాడుతూ ... చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రైవేట్ విద్యా సంస్థలు ట్రేడింగ్ లైసెన్స్ లేకుండా ఒరిజినల్ బిల్స్ ఇవ్వకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంతో బుక్స్, యూనిఫామ్ షూస్, బ్యాగ్స్, స్టేషనరీ సామాన్లని... బయట సెటర్లో పెట్టి విద్యార్థులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. వాటిని వెంటనే సీజ్ చేసి వాటికి సంబంధించిన పాఠశాలల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు న్యాలట అశోక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ ఉన్నారు.

# బీసీ కమిషనర్ చైర్మన్ కు వినతి పత్రం అందజేసిన కూకట్‌పల్లి జనసేన నాయకులు : ప్రేమ కుమార్




తొలిఅడుగు, కూకట్ పల్లి : ఖైరతాబాద్ లో గల బిసి కమిషనర్ ఆఫీస్ లో కమిషనర్ ను కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ జాబితా నుండి తొలగించిన 26 కులాల వారిని తిరిగి బీసీ జాబితాలో చేర్చవలసిందిగా బీసీ కమిషనర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా కోరుకుంటూ కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ 14.08.2014 జీవో నబరు 3 ద్వారా గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 26 కులాలను బీసీ జాబితాలో నుండి తొలగించడం జరిగిందన్నారు. ఈ 26 కులాల వారు ఆర్థికంగా వెనుకబడిన వారు వీరిలో ఆటో రిక్షా కార్మికులుగా , హమాలిలు, నిర్మాణ రంగ కార్మికులు, వీధి వ్యాపారులుగా వివిధ వృత్తులతో జీవనం సాగిస్తున్నారని తెలిపారు. బీసీ జాబితా నుండి తొలగించడం వల్ల వీరికి ఆర్థిక ఉపాధి, ఉద్యోగాలు ,పిల్లలకు విద్యా అవకాశాలు కోల్పోయి గత 11 సంవత్సరాలుగా వీరికి అన్యాయం జరిగిందని ప్రస్తుతం 26 కులాలు వారు నిస్సహాయులై దయనీయ స్థితిలో ఉన్నారని తెలిపారు. వీరిని తిరిగి బిసి కులాల జాబితాలో చేర్చవలసిందిగా , బీసీ కమిషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసి తొలగించిన 26 కులాలకు న్యాయం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ తరపున విన్నవిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, ఎన్.నాగేంద్ర, కలిగినీడి ప్రసాద్, అడబాల షణ్ముఖ ,పోలిబోయిన శ్రీనివాస్ ,మాధవ్ పులగం సుబ్బు ,పుష్పలత ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నెంబర్లు ఇవ్వాలని కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే 24 గంటల ధర్నానుజయప్రదం చేయండి

- మోకు కనక రెడ్డి సిపిఎం జనగాం జిల్లా కార్యదర్శి జోగు ప్రకాష్ సిపిఐ జనగాం పట్టణ కార్యదర్శి







తొలిఅడుగు, జనగాం, జూన్ 13 : జనగామ పట్టణంలోని మూడో విడత ఇందిరమ్మ ఇండ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున సిపిఎం పట్టణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే 24 గంటల ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ లు లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున సిపిఎం కార్యాలయంలో మూడో విడత ఇందరమ్మ ఇండ్ల సాధన కమిటీ అధ్యక్షులు కళ్యాణం లింగం అధ్యక్షతన ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శుక్రవారం ముఖ్య అతిథులుగా సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మరియు జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యంలో అనేక దఫాలుగా పోరాటాలు నిర్వహించి పట్టాలు సాధించుకున్న మూడో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్లు నిర్మాణం చేసుకొని అక్కడే నివాసం ఉంటున్న కనీస సౌకర్యాలు లేక కనక ఇబ్బందులు పడుతున్నారని వారికి ఇంటి నెంబర్లు మౌలిక వసతులైన కరెంటు రోడ్డు డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. జనగామ కమిషనర్ నరసింహులు కు ఇంటి నెంబర్ల కోసం అనేకసార్లు దరఖాస్తులు ఇచ్చి ధర్నాలు చేసి నిరసనలు తెలిపిన పట్టించుకోవడం లేదన్నారు. ఇవ్వడం జరిగిందన్నారు. కానీ కమిషనర్ ఎమ్మార్వో మీద ఎమ్మార్వో ఆర్డిఓ ల పెరు చెపుతూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రెండు రోజులలో మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్లకు ఇంటి నెంబర్లు వేయకుంటే సోమవారం రోజున 24 గంటల ధర్నాకు పూనుకోవాల్సి వస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బోట్ల శ్రావణ్ పగిడిపల్లి బాలమణి కొమ్ము గళ్ళ ఎల్లయ్య ముసిపట్ల జయ భూనాద్రి వెంకటేష్ మాదాసి సుధాకర్ బాలస్వామి మేడ పద్మ కొడిదాల అంజమ్మ గుండు శశిరేఖ సంతోష నమిలి పురి రమా పిడుగు ఉపేంద్ర మచ్చ లక్ష్మి వరలక్ష్మి రజిత తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకులు ఇంటర్ విద్యలో వస్తున్న మార్పులను గమనించాలి విద్యార్థులలో చైతన్యం కల్పించాలిలి






తొలిఅడుగు, జనగామ, జూన్ 13 : ప్రభుత్వ ఇంటర్ విద్యలో త్వరలో విప్లవాత్మక మార్పులను ప్రవేశ పెట్టేందుకు ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు తెలంగాణ ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ చిత్రం యాదగిరి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, ధర్మక%శీ%చ, జనగామ నందు ప్రిన్సిపాల్, అధ్యాపకుల బృందం నిర్వహిస్తున్న అడ్మిషన్ ప్రక్రియను శుక్రవారం వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అధ్యాపకులు విద్యార్థులకు అనుకూలంగా భోధన పద్ధతులు పాటిస్తూ విద్యార్థులలో దాగియున్న నైపుణ్యలను వెలికితీయాలన్నారు. ప్రతి జూనియర్ కళాశాలలోనూ జూనియర్ లెక్చరర్ల వారీగా అడ్మిషన్ల లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని పూర్తిచేయాలని సూచించారు. దీనికిగాను అధ్యాపకులు ముందుగానే 90 రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని, తదనుగుణంగా బోధించాలని సూచించారు. కళాశాలల్లో యోగా, ధ్యానం, వ్యక్తిత్వ వికాసం, క్రీడలకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలని అన్నారు. కళాశాలలో అడ్మిషన్ల సంఖ్యను పెంచాలని నాణ్యమైన బోధనను అందించాలని అధ్యాపకులకు సూచించారు. అనంతరం జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ప్రవేశాల కోసం రూపొందించిన ప్రచార కరపత్రాలను ప్రిన్సిపాల్ మరియు కళాశాల సిబ్బంది తో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి మాట్లాడుతూ ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్యగారి మరియు బోర్డు పరిశీలకుల ఆదేశాలు పాటిస్తూ ఈ సంవత్సరం అడ్మిషన్స్ పెంచడంతోపాటు విద్యార్థులలో అన్ని రకాలుగా దాగిన నైపుణ్యాలను వెలికి తీయాలని అధ్యాపకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుల బృందం కళాశాల ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.

# కేటీఆర్‌పై నోటీసులు... కాంగ్రెస్ కక్ష రాజకీయాలే

- హైదరాబాద్ ప్రతిష్ట పెంచిన కేటీఆర్, పరువు తీసిన కాంగ్రెస్
- పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆగ్రహం




తొలిఅడుగు, మణుగూరు, జూన్ 13 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఫార్ములా–ఈ అక్రమ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి మరోసారి నోటీసులు ఇవ్వడం పూర్తిగా రాజకీయ కక్ష సాధింపే అని భద్రాద్రి కొత్తగూడం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని తమ పాలన వైఫల్యాలు, పెరుగుతున్న అవినీతి, ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు లోపాలను దాచిపెట్టేందుకు ఇలాంటి డ్రామాలు చేస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టించేందుకు దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్య విలువలను పక్కనపెట్టి, ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు నమోదు చేయడం, నోటీసులు జారీ చేయడం దుర్మార్గమని అన్నారు. సమర్థుడు కేటీఆర్ ఫార్ములా–ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించగా, హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని, నగర ప్రతిష్ట పెరిగిందని రేగా కాంతారావు గుర్తుచేశారు. కానీ అసమర్థుడు రేవంత్ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడని కార్యక్రమాలు, అందాల పోటీలు నిర్వహించి నగర పరువు తీయడమే కాకుండా, ప్రజాధనం వృథా చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రజలు ఈ డ్రామాలను గమనిస్తున్నారని, కాంగ్రెస్ సర్కార్‌పై త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అక్రమంగా కేసులు, నోటీసులు ఇస్తూ, మిస్ బిహేవ్ గ్యాంగ్‌పై మాత్రం చర్యలు తీసుకోకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని బయటపెడుతోందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని అణిచివేయాలన్న కుట్రలు ఎప్పటికీ నిలబడవని, ప్రజలు ఎప్పుడూ నిజాయితీకి, అభివృద్ధికి మద్దతు ఇస్తారని రేగా కాంతారావు స్పష్టం చేశారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ తీరును గమనిస్తున్నారని, భవిష్యత్తులో తగిన నిర్ణయం తీసుకుంటారని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.

## మహిళా కమిషన్ చైర్మన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఇంగిలే రామారావు



తొలిఅడుగు, ఇల్లంతకుంట, జూన్ 13 : హైదరాబాదులో తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద ను ఇల్లంతకుంట మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చిత్రపటం లడ్డూ, స్వామివారి ముత్యాల తలంబ్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ... మహిళా కమిషన్ చైర్మన్ ను దేవస్థాన%శీ% దర్శనం కోసం రావాల్సిందిగా కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త గోడిశాల పరమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, ఎండీ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి



తొలి అడుగు, జమ్మికుంట, జూన్ 13 : జమ్మికుంట మున్సిపాలిటీ పరిధి లోని ధర్మారం గ్రామం లో రెండో వార్డ్ కి చెందిన మారపల్లి పద్మ అను ఒంటరి మహిళ కు చెందిన గేదె విద్యుత్ శాకు కు గురై చనిపోవడం జరిగింది, సుమారు లక్ష రూపాయల విలువ చేసే సూడి గేదే చనిపోవడం భర్త లేని పద్మ కి జీవనాధారం పాల తో వెచ్చే ఆదాయం తో జీవనము కొనసాగిస్తుంది.ఏ ఆధారం లేని ఆ మహిళను అధికారులు వెంటనే స్పందించి తనని ఆదుకోవాలని మారపెల్లి పద్మ విలపించిన తీరు అందరిని కలిచివేసింది. మంచినీటి పైప్ లైన్ కోసం జేసీబీ తో కాలువ తవ్వగా సెంట్రల్ లైటింగ్ యొక్క కరెంటు వైర్లు భూమిలో నుండి పైకి రావడం వల్ల ఆ యొక్క వైర్లను అలాగే నిర్లక్ష్యంగా వదిలేయడంతో కరెంట్ షాక్ కు గురై గేదే చనిపోయిందని గ్రామస్తులు తెలిపారు.

## విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచే ఆలోచనను విరమించుకోవాలి : ఏబీవీపీ




తొలిఅడుగు, ఇల్లంతకుంట, జూన్ 13 : పెంచిన బస్ పాస్ ఛార్జీలను వెంటనే వెనక్కి తీసుకోవాలని హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో నిరసన ఏబీవీపీ ఆద్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోస్కుల అజయ్ మాట్లాడుతూ ప్రజా రవాణాలో ప్రయాణిస్తూ చదువుకునే విద్యార్థుల బస్ పాస్ చార్జీలు పెంచడాన్ని ఎబివిపి తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ఇప్పటికే విద్యార్థుల బస్ పాస్ చార్జీలు ఆకాశాన్ని అంటుతున్నాయి మళ్ళీ చార్జీలను పెంచాలని చూడటం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడమే. ఫ్రీ బస్ కారణంగా సరిపడ బస్ లు లేక విద్యార్థులు తమ ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని ఫుట్ బోర్డ్ ప్రయాణం చేస్తున్నారు. విద్యార్థులకు సరిపడ బస్సులు నడపడం చేత కానీ అధికారులు బస్ పాస్ చార్జీలు మాత్రం పెంచడానికి సిద్ధం అవుతున్నారు. ఎబివిపి గతంలో అనేకసార్లు విద్యార్థులు ఎక్కువ ప్రయాణించే దారుల్లో బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసిన ప్రభుత్వానికి కనీస చిత్తశుద్ధి లేక విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఫ్రీ బస్ హామీ కారణంగా వస్తున్న నష్టాన్ని భర్తీ చేయటానికే విద్యార్థుల మీద భారం మోపుతోంది అని ఎబివిపి భావిస్తుంది. ఒక వైపు బస్సులు లేక మరోవైపు విపరీతమైన చార్జీలతో విద్యార్థులు విద్యాసంస్థలకు వెళ్ళే అవకాశం తగ్గిపోతుందని. అధికారులు బస్ పాస్ ఛార్జీలు పెంచాలని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని విద్యార్థులకు పాత బస్ పాస్ చార్జీలే నిర్ణయించాలని ఎబివిపి డిమాండ్ చేస్తుంది. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి రాజ్ కుమార్ ఆర్యన్ నగర ఉపాధ్యక్షులు వినయ్ రాకేష్ తేజ శేఖర్ తదితరులు పాల్గోన్నారు.

# మహిళల ఆరోగ్యమే.. ఇంటి ఆరోగ్యం..




తొలి అడుగు, జమ్మికుంట, జూన్ 13 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సి.డి.ఏం.ఎ ఆదేశాల మేరకు 100రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పారిశుధ్య మహిల కార్మికులకు ప్రత్యేక హెల్త్ క్యాంపు నిర్వహించారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డి.ఎం అండ్ హెచ్ వో చందు, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ ప్రతాప్, మెప్మా జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ శ్రీవాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ హెల్త్ క్యాంపులో ప్రతి మహిళ, పారిశుద్య కార్మికులు వైద్య పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈ వైద్య పరీక్షలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్యాంపు ఉదయం నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించి ఆయన తెలిపారు. పెద్ద పెద్ద పట్టణంలోని ఆసుపత్రిలో వేలాది రూపాయలు వెచ్చించి ఓపికగా ఉంటారు. అదేవిధంగా ఈ ప్రత్యేక హెల్త్ క్యాంపులో ప్రతి ఒక్కరు ఓపికగా ఉండి వైద్య పరీక్షలు నిర్వహించి ముందుకు తీసుకొని వెళ్ళాలన్నారు. మన ఆరోగ్యం మన ఓపిక అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటి డి.ఎం. అండ్ హెచ్ వో చందు మాట్లాడుతూ ప్రత్యేకంగా మహిళలను దృష్టిలో పెట్టుకొని మహిళా వైద్యులతో ఈ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. వచ్చే వ్యాధులను ముందుగా గుర్తించి వ్యాధిని అరికట్టాలన్నారు. ఈ వర్ష కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరు పరీక్షలు నిర్వహించుకున్నారు అని తెలిపారు . మహిళలో అధిక మరణాలు రొమ్ము క్యాన్సర్, ఎముకల క్యాన్సర్ లతో సంభవిస్తున్నాయన్నారు. వాటిని ముందుగా పరీక్షలు నిర్వహించి, చిన్న గాయం ఉన్న పరీక్షలు నిర్వహించుకుని, వచ్చే వ్యాధులను అరికట్టాలన్నారు. వైద్యులకు ఎటువంటి మొహమాటం లేకుండా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. మహిళల ఆరోగ్యం ఇంటికి రక్షణ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చందన, వైద్యులు హిమబిందు, మహెూన్నత, కంటి వైద్యులు జలధర్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, హెల్త్ సూపర్ వైజర్ రచన, అరుణల, మెప్మా సి.ఎల్ అర్పిలు మంజుల, జ్యోతి, ఏ. ఎన్ఏం లు రజిత, మంజుల, రాధ, సాజిద, కవిత మెప్మా అర్పిలు, సంఘ సభ్యులు, పారిశుద్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.


## జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసిన డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 13 : నూతనంగా నియమితులైన ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని శుక్రవారం సాయంత్రం సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి కండువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సిద్దిపేట జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తూ పటిష్టతకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సూచించారు. అలాగే గతంలోని వివిధ సంఘటనలు, పరిచయాలను ఆయన గుర్తు చేస్తూ పార్టీ అభ్యున్నతికి సంబంధించి తన సంపూర్ణ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని త్వరలోనే కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయాలని సూచించినట్లు డిసిసి అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు.

## భారతీయ జనతా పార్టీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ నూతన శక్తి కేంద్ర ప్రముఖ్ ( ఇంచార్జ్)ల నియామకం..

తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 12 : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ మరియు మెదక్ పార్లమెంటు సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు గారి మరియు బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీ భైరి శంకర్ ముదిరాజ్ గారి అదేశాల మేరకు బిజెపి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ గారు నూతన శక్తి కేంద్రాలు ఏర్పాటుచేసి ప్రముఖ్ (ఇన్చార్జ్) లను మరియు ప్రభారి లను నియమించడం జరిగింది ఇట్టి ప్రకటన తక్షణమే అమల్లోకి వస్తుంది. ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ గారు మాట్లాడుతూ గజ్వేల్ టౌన్ మరియు అర్ అండ్ అర్ కాలనీతో కలుపుకొని 44 పోలింగ్ బూత్ లను ఎనిమిది నూతన శక్తి కేంద్రాలుగా ఏర్పాటుచేసి వాటికి ప్రముఖ్ (ఇన్చార్జ్) లుగా నియామకం చేయడం జరిగింది ప్రముఖ్ (ఇన్చార్జ్) లుగా పూర నరసింహ గౌడ్, గొల్లపల్లి కుమార్, మఠం ప్రమంత నాథ్, గొట్టిపాముల అశోక్, మానుక ప్రవీణ్ గౌడ్, దుద్దెడ గణేష్, నాగులపల్లి పవన్ కుమార్, కదుల్ల దేవేందర్ గార్లు నియామకం అయిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ వారికి ఇచ్చిన బాధ్యతను నిర్వర్తిస్తూ గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి 11 సంవత్సరాల అభివృద్ధి మరియు కేంద్ర ప్రభుత్వ విజయలపైన భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ తీసుకున్న కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ శక్తి కేంద్రం మరియు పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని అన్నారు.



| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 18 | 1 | 136 | BMR Street Bharath Nagar Toopran Road | 1. Gottipamula Ashok | 9908518577 | Chikkudu Prasad | 9666755850 |
| 19 | 2 | 137 | | | | | |
| 20 | 3 | 138 | | | | | |
| 21 | 4 | 139 | | 2. Badanapuram Roopa | 6305084379 | | |
| 22 | 5 | 140 | | | | | |
| 23 | 6 | 141 | | | | | |
| 24 | 1 | 194 | Mutrajpally Singaram Erravalli | 1. Maanuka Praveen Goud | 9550043392 | Sangepu Karunakar | 9989784143 |
| 25 | 2 | 197 | | | | | |
| 26 | 3 | 198 | | | | | |
| 27 | 4 | 199 | | 2. Manda Raju | 9989026185 | | |
| 28 | 5 | 200 | | | | | |
| 29 | 1 | 195 | Pallepahad - Vemulaghat R&R Colony | 1. Duddeda Ganesh | 8309812430 | Thalari Raju | 7330984021 |
| 30 | 2 | 196 | | | | | |
| 31 | 3 | 201 | | | | | |
| 32 | 4 | 202 | | 2. Shivalingu Balraj Mudhiraj | 9989280211 | | |
| 33 | 5 | 203 | | | | | |
| 34 | 1 | 142 | Etigadda Kistapur R&R Colony Sangapur and Sangupally | 1. Nagulapally Pawan Kumar | 9866908627 | Lingampally Hari Kumar | 9000576070 |
| 35 | 2 | 204 | | | | | |
| 36 | 3 | 205 | | | | | |
| 37 | 4 | 206 | | 2. Sangepu Parashuram | 9701483490 | | |
| 38 | 5 | 207 | | | | | |
| 39 | 6 | 208 | | | | | |
| 40 | 1 | 209 | Pragnapur | 1. Kadulla Devendar | 8897967611 | Panjala Shiva Kumar Goud | 7569834383 |
| 41 | 2 | 210 | | | | | |
| 42 | 3 | 211 | | | | | |
| 43 | 4 | 212 | | 2. Konamaina Naresh | 9885185493 | | |
| 44 | 5 | 213 | | | | | |

Gajwel Pregnapur Muncipality President



భారతీయ జనతాపార్టీ
గజ్వేల్ నియోజకవర్గం, సిద్ధిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం

దేవులపల్లి మనోహర్ యాదవ్
బిజెపి అధ్యక్షులు
గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ
సెల్: 9618495422, 9640625422

ఇ.నెం. 1-50/1,
ముట్రాజ్‌పల్లి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్,
జిల్లా సిద్ధిపేట, తెలంగాణ - 502278.
ఇ-మెయిల్ : manoharyadav254@gmail.com
తేది. 13-06-2025

భారతీయ జనతా పార్టీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ శక్తికేంద్రాల ఇంచార్జులు మరియు ప్రభారిలను ప్రకటించడం జరిగింది

Bharatiya Janata Party Gajwel Muncipal Shaktikendra - Polling Booth
District: Siddipet Assembly: Gajwel Mandal : Gajwel-Pragnapur Muncipal

| Sl.No. | S.No. | Booth Number | Shaktikendra Name | Shaktikendra Pramukh Name & Responsibility | Mobile No. | Shaktikendra Prabhari Name & Responsibility | Mobile No. |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 1 | 119 | Kota Maisamma Temple & Shishumandir | 1. Purra Narsimlu Goud | 9885419219 | Waddepally Prasad | 9703737908 |
| 2 | 2 | 120 | | | | | |
| 3 | 3 | 121 | | | | | |
| 4 | 4 | 122 | | 2. Dacharam Mallesh | 9849874163 | | |
| 5 | 5 | 123 | | | | | |
| 6 | 6 | 124 | | | | | |
| 7 | 1 | 125 | Shivaji Chowk Intigreated Market Back Side | 1.Gollapally Kumar | 9949539123 | Maisa Vijay Kumar | 9553300771 |
| 8 | 2 | 128 | | | | | |
| 9 | 3 | 129 | | | | | |
| 10 | 4 | 130 | | 2. Chennoji Akhila | 9951261259 | | |
| 11 | 5 | 131 | | | | | |
| 12 | 1 | 126 | Court Area St. Joseph School | 1. Matam Pramatha Nath | 8919911003 | Konne Rajashekar Reddy | 9030055225 |
| 13 | 2 | 127 | | | | | |
| 14 | 3 | 132 | | | | | |
| 15 | 4 | 133 | | 2. Nethi Srinivas Gupta | 9866132419 | | |
| 16 | 5 | 134 | | | | | |
| 17 | 6 | 135 | | | | | |

BJP Gajwel Town President.

# లక్ష దాటిన పుత్తడి

తొలిఅడుగు, న్యూఢిల్లీ, : బంగారం మళ్లీ దూసుకుపోయింది. ఇరాన్‌పై ఇజ్రాయిల్ మిలటరీ దాడుల నేపథ్యంలో అంతర్జాతీయ దేశాల్లో ఒకేసారి అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో అతి విలువైన లోహాల ధరలతోపాటు క్రూడాయిల్ ధరలు భగ్గుమన్నాయి. గత కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన పుత్తడి ధర తిరిగి లక్ష రూపాయలు అధిగమించింది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల ధర రూ.2,200 ఎగబాకి రూ.1,01,540 గా నమోదైంది. దీంతోపాటు 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల పుత్తడి ధర రూ.1,900 ఎగబాకి రూ.1,00,700 పలికింది. గతంలో ఏప్రిల్ 22న బంగారం ధర రూ.1,800 ఎగబాకి చారిత్రక గరిష్ఠ స్థాయి రూ.1,01,600 పలికింది.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

రక్తదానం ఆరోగ్యానికి ప్రయోజనకరం

అన్ని దానాల కంటే ముఖ్యమైనది రక్తదానం. చావుతో కొట్టు మిట్టాడుతున్న మనిషిని బతికిస్తుంది రక్తం. ఎ, ఒ, బి, బ్లడ్ గ్రూపులను కనుగొన్న కార్ల్ లేండ్ స్టీనర్ జ్ఞాపకార్థం ఆయన పుట్టిన రోజైన జూన్ 14న "ప్రపంచ రక్త దాతల దినోత్సవము"ను ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో జరుపు కుంటారు. రక్తదాతలకు ధన్యవాదాలు తెలిపేందుకు, సురక్షితమైన రక్తం యొక్క ఆవశ్యకతను తెలియ జేసేందుకు, రక్తదాతల నుంచి సేకరించిన రక్తాన్ని భద్రపరచే విధానాలను మెరుగు పరచు కునేందుకు 2005లో ఈ కార్యక్రమం ప్రారంభ మయింది. ఈ సందర్భంగా రక్తం అంటే ఏమిటి.. రక్తదానం ఎలా చేయాలి.. ఎవరు రక్తదానానికి అర్హులు.. రక్తాన్ని దానం చేయడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలేమిటి అనే విషయాలను తెలుసుకుందాం..రక్త దానం చేయాలంటే చాలామంది ముందుకు రారు. రక్తం తగ్గితే తమ ఆరోగ్యానికి ప్రమాదమని భయపడు తుంటారు. అయితే దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన రావాలి. ఎంత రక్తం బయటికి పోతే అంత స్వచ్ఛమైన రక్తం మళ్లీ తయారవుతోంది. దీంతో మనిషి మరింత ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు.

కారల్ ల్యాండ్ స్టీనర్ అనే వైద్య శాస్త్రవేత్త 1900 సంవత్సరంలో రక్తాన్ని తొలిసారిగా వర్గీకరించాడు. తన పరిశోధనల్లో నాలుగు రక్త వర్గాలను కనుగొన్నాడు. అవి %–ూా, దీ,ూాదీ, ూా% అనే వర్గాలుగా విభజించాడు. ఆ తర్వాత వీటిని మళ్లీ ప్రతి గ్రూపులోనూ నెగిటివ్, పాజిటివ్ గా వర్గీకరణ చేశారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి వీలుకాదు. శరీరంలో అత్యంత కీలకమైన ద్రవరూప కణజాలం రక్తమే. మొత్తం శరీర బరువులో ఎనిమిది శాతం బరువు రక్తానిదే. రక్తాన్ని పరిశీలించా లనుకుంటే పరీక్ష నాళికలో వేసిన కొంత సేపటికే అది మూడు పొరలుగా విడిపోతుంది. ఈ మూడింటిలో ఎక్కువ మందం ఉన్న పొర, ఎండుగడ్డి రంగులో, పారదర్శకంగా పైకి తేలుతూ కనిపిస్తుంది. దీనిని "ప్లాస్మా" అంటారు. దీని దిగువన, అతి తక్కువ మందంతో ఉండే తెల్లటి పొర తెల్లరక్త కణాలు. అట్టడుగున దరిదాపు ప్లాస్మా లేయర్ ఉన్నంత మందంగానూ ఎర్రటిపొర ఎర్రరక్త కణాలుగా గుర్తించవచ్చు. రక్తంలో మొత్తం 4000 విభాగాలున్నా అందులో ముఖ్యమైనవి నాలుగు మాత్రమే. ఇవి ఎముక మజ్జలో ఎప్పటికప్పుడు తయారవు తుంటాయి. అయితే దాతలు ఎవరైనా సరే రక్తాన్ని దానం చేసి, మరొకరి ప్రాణాలను కాపాడొచ్చు. రోగ నివారణ కోసం, ప్రమాదాల సమయంలో, విపత్కర ఆరోగ్య పరిస్థితుల్లో బాధితుల శరీరంలో రక్తం తగినంతగా లేకపోతే మరొకరి నుంచి రక్తాన్ని ఎక్కిస్తుంటారు. ఇలా ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే విధానమే రక్తదానం. ఇలా రక్తదానం చేయడం కేవలం సేవ మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత. రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని "గ్రహీత" అని, ఇచ్చే వ్యక్తిని "దాత" అని అంటారు. తగినంత ఆరోగ్యంగా ఉంటూ 16 నుంచి 60 సంవత్సరాల వయసు లోపల ఉన్నవారెవరైనా రక్తదాతలు కావొచ్చు.. 45 కేజీల కంటే అధిక శరీర బరువు కలిగిన వారు, రక్తపోటు, నాడీ రేటు, గుండె కొట్టుకునే స్థితి, సాధారణంగా ఉన్నవారు రక్తాన్ని దానం చేయవచ్చు. ఒక వ్యక్తి ప్రతి 3–4 నెలలకు ఒక్కసారి రక్తాన్ని దానం చేయొచ్చు. 18 ఏళ్లు నిండిన వారు జీవిత కాలంలో 168 సార్లు రక్తదానం చేయొచ్చు. ఈ లెక్కన ప్రతి ఒక్కరూ 672 మంది ప్రాణాలు కాపాడొచ్చు. రక్తాన్ని సేకరించిన తర్వాత 35 నుంచి 45 రోజుల పాటు నిల్వ చేస్తారు. ఈ రక్తాన్ని మూడు రూపాల్లో విభజిస్తారు. రెడ్ సెల్స్, ప్లాస్మా, ప్లేట్లెట్స్ అనే ఈ మూడు రకాలని ముగ్గురికి వారి వారి అవసరాలను బట్టి అందిస్తారు. రక్తం అవసరమైనవారికే కాదు. దానిని దానం చేసే దాతలకూ ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. రక్తదాతలకు సాటి మనుషుల ప్రాణాలు కాపాడే అవకాశం లభిస్తుంది. ఇది సాటిలేని సంతృప్తిని ఇస్తుంది. రక్తదానం చేసేవారిలో గుండెకు సంబంధించిన రోగాలు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. తరచూ రక్తదానం చేయడం వల్ల శరీరంలో ఉత్పత్తయ్యే ఇనుము శాతం పూర్తి నియంత్రణలో ఉండడమే దీనికి కారణం. రక్తదానం క్యాన్సర్ బారిన పడే అవకాశాల్ని దాదాపుగా తగ్గిస్తుంది. రక్తదానం చేసేవారికి తమ శరీరానికి సంబంధించిన అనేక రకాలైన రక్త పరీక్షలను పూర్తిగా, ఉచితంగా చేసుకునే అవకాశం దొరుకుతుంది. దీనివల్ల రక్తదానం చేసేవారు తమకు తాము ఆరోగ్య వంతులుగా ఉండడానికి తగిన జాగ్రత్తలు తీసుకునే సదుపాయం ఉంది. రక్తదానం చేయడం వల్ల శరీరంలోని కేలరీలు ఖర్చు అవుతాయి. దీంతో బరువు పెరిగే ప్రమాదం నుంచి సులభంగా తప్పించుకోవచ్చు. కొవ్వు తగ్గుతుంది. రక్తపోటు నియంత్రణలో ఉండి, శరీరం ఫిట్‌గా ఉంటుంది. ఎర్ర రక్తకణాల్లో చెడు, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి రక్తదానం చాలా ఉపయోగకరం. శరీరంలో ఇనుము స్థాయిని సమతుల్యం చేస్తుంది. రక్తంలో ఎక్కువగా ఐరన్ ఉంటే గుండెకు హాని చేస్తుంది. కార్డియో వాస్కులర్ వ్యాధులను నివారించేందుకు రక్తదానం ఉపకరిస్తుంది. మహిళల్లో వయస్సు పెరిగిన తర్వాత రుతుస్రావం పూర్తిగా నిలిచి పోయినప్పుడు (మెనోపాజ్ సమయంలో) వారి శరీరంలో నిల్వ ఉండే ఐరన్ స్థాయిని సమతుల్యం చేసుకోవడానికి రక్తదానం చేయడం చాలా మేలు కలిగిస్తుంది.ఏటా మన దేశంలో 4 కోట్ల యూనిట్ల రక్తం అవసరమవుతుంటే, అందుబాటులో ఉన్నది కేవలం 40 లక్షల యూనిట్లు మాత్రమే. మానవ రక్తానికి ఎలాంటి ప్రత్యామ్నాయం లేదు. రక్తదానం చేయడమంటే ఓ ప్రాణాన్ని కాపాడడమే. ప్రతీ రెండు సెకన్లకు దేశంలో ఎక్కడోచోట ఒకరికి రక్తం అవసరమవుతుంది. ప్రతి రోజూ కనీసం 38,000 మంది రక్తదాతల అవసరం ఉంది. అత్యధికంగా కోరుకునే రక్తం "ఒ" గ్రూప్ దేశంలో ఏటా కొత్తగా 10 లక్షల మంది క్యాన్సర్ బాధితులుగా తేలుతున్నారు. కీమోథెరపీ చికిత్స సందర్భంగా తరచూ వారికి రక్తం అవసరం ఉంటుంది. రక్తదాన ప్రక్రియ పావుగంటలో పూర్తవుతుంది. మన శరీరంలో 10 యూనిట్ల రక్తం ఉంటే, సుమారుగా 1 యూనిట్ రక్తాన్ని దానం చేయవచ్చు. దాని వల్ల దాత శరీరానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఆరోగ్య వంతుడైన దాత ప్రతీ 56 రోజులకు ఒకసారి ఎర్ర రక్తకణాలను డొనేట్ చేయవచ్చు. ఆరోగ్యవంతుడైన దాత కనీసం 7 రోజుల విరామంతో సంవత్సరానికి 24 సార్లు ప్లేట్‌లెట్స్ దానం చేయవచ్చు. రక్తం కోసం ప్రతిరోజు ఎంతో మంది ఎదురు చూస్తున్నారు. తలసేమియా లాంటి డేంజర్ వ్యాధిగ్రస్తులకైతే ప్రతి 15 రోజుల కోసారి బ్లడ్ ఎక్కించక పోతే బతకడం కష్టం. కనుక ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి, సాటి మనుషులను బతికించుకుందాం.

## ఆయిల్ ఫామ్ పంటపై అవగాహన సదస్సు ఆయిల్ ఫామ్ ఒక్కసారి నాటితే 30 సంవత్సరాల వరకు అధిక ఆదాయం పొందవచ్చు జిల్లా ఆయిల్ పేడ్ అధికారి శంకర్



తొలిఅడుగు, జనగామ, జూన్ 13 : శుక్రవారం రోజున నర్మెట్ట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫాం పంటపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా ఆయిల్ ఫెడ్ మేనేజర్ శంకర్ మాట్లాడుతూ రైతులకు తగు సూచనలు ఇచ్చారు. ఆయిల్ ఫామ్ ముక్కలు ఒకసారి నాటితే 30 సంవత్సరాల వరకు దిగుబడిస్తాయి అని మొదటి మూడు సంవత్సరాల్లో అంతర పంటలు వేసుకోవచ్చు అని దీనికి చీడపీడల బెడద ఎక్కువగా ఉండదు కోతుల బెడద ఉండదు అకాల వర్షాలు ఎదురుగాలులు వడగాలులో సమస్యలు ఉండవు బిందు సేద్యం ద్వారా నీరు మరియు ఎరువులు అందించవచ్చు 50% వరకు నీరు ఎరువులు ఆదాయం చేసుకోవచ్చు కూలీల ఖర్చు తగ్గుతుంది. గెలలు ప్రతి 15 రోజులకు ఒకసారి కోయవచ్చు అంతర పంటలుగా వరి కాకుండా అన్ని పంటలు వేసుకోవచ్చు ఎకరానికి ఖర్చులు పోను లక్ష యాభై వేల రూపాయలు ఆదాయం వస్తుంది. అంతర పంటలతో అదనపు ఆదాయం పొందవచ్చు. నాలుగు సంవత్సరాల పాటు నిర్వాహణ ఖర్చుల కింద ఎకరానికి 4200 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తుంది గెలలు ఆయిల్ ఫీడ్ మాత్రమే కొనుగోలు చేస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో నర్మెట మండల ఆయిల్ పేడ్ అధికారి హరిబాబు పి ఎం ఓ రాజేందర్ జైన్ డ్రిప్ కంపెనీ డిస్టిక్ కో ఆర్డినేటర్ భూసా రమేష్ యాదవ్ ఫీల్డ్ కోఆర్డినేటర్ మంచిల్లా ప్రభాకర్ ఫినోలెక్స్ డ్రిప్ ఫీల్డ్ కోఆర్డినేటర్ తలకొక్కుల వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు.

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలి బిఆర్ఎస్ పార్టీ పట్టణ యూత్ ఉపాధ్యక్షుడు నల్ల వినోద్ కుమార్ ప్రత్యేక పూజలు

తొలిఅడుగు, జనగాం, జూన్ 13 : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని శ్రీ వానకొండ లక్ష్మీనరసింహస్వామి శ్రీ వీరాంజనేయ స్వామి రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ యూత్ ఉపాధ్యక్షుడు నల్ల వినోద్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఎర్రవల్లిలోని కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో గాయపడి సోమాజిగూడ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జనగామ ఆరోగ్య ప్రదాత జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు మరియు అర్చన చేపించి అమ్మవారి కృపతో త్వరగా కోలుకోవాలని రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదంతో మరియు జనగామ ప్రజల ఆశీర్వాదంతో కోలుకొని ప్రజాజీవనంలోకి వచ్చి మరెందరికో తోడ్పాటు అందిస్తూ కల్పిస్తూ ధైర్యాన్ని కల్పిస్తూ ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను





## నియోజకవర్గ యాదవుల కు హరీష్ రావ్ ఒరేగబెట్టింది ఏమిలేదు




- గొర్రెల పేరుతో యాదవులను మోసం చేసి కోట్లు దండుకున్న బీఆర్ఎస్
- చనిపోయిన ఒక్క గొర్రెకు అయినా ఇన్సూరెన్స్ ఇచ్చారా
- యాదవులు గొర్రెల కోసం కట్టిన డిడిలు వాడుకున్నది మీరు కాదా
- ఇతర కులాలకు ఏసీ ఫంక్షన్ హాల్లు యాదవులకు మాత్రం రేకుల షెడ్ల

తొలి అడుగు, చిన్నకోడూరు, జూన్ 13 : గత ఇరవై ఏండ్లు గా సిద్దిపేట నియోజకవర్గనీకి ప్రాతినిధ్యం వహిస్తున్న హరీష్ రావు యాదవులను మోసం చేస్తూ నట్టేట ముంచారని చిన్న కోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ మండపడ్డారు. ఈ సందర్భంగా చిన్నకోడూరు మండల కేంద్రం లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్న సిద్దిపేట నియోజకవర్గ శ్రీకృష్ణ యాదవ్ ఫంక్షన్ హాల్ లో పాలకవర్గం ఏర్పాటు చేసిన పదవ తరగతి లో ప్రతిభ చూపిన విద్యార్థుల సత్కార కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం గొర్రెల డీడీలు వాపస్ ఇచ్చి యాదవులను మోసం చేసిందని మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు అంతే కాకుండా గత 20 ఏళ్లుగా సిద్దిపేట నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న హరీష్ రావు రెండుసార్లు మంత్రిగా కొనసాగి యాదవుల ఓట్లు దండుకొని యాదవులకు మాత్రం కనీసం ఒక కౌన్సిలర్ టికెట్ అయినా లేదా ఒక జెడ్పిటిసి టికెట్ అయినా ఇవ్వకుండా యాదవులను మోసం చేసింది మీరు కాదఅని ప్రశ్నించారు. గత మీ ప్రభుత్వ హయాంలో యాదవులు విద్యావంతులైతే ఎదురు తిరిగి ప్రశ్నిస్తారనే ఉద్దేశంతో యాదవులు గొర్రెలు కాసుకొని బ్రతకాలని ప్రతి యాదవ సభ్యుల నుండి డిడి ల పేరుతో ఒక్కో డి డి కి సుమారు 35 వేల రూపాయలు కట్టించుకుని గొర్రెల రీసైక్లింగ్ పేరుతో యాదవుల పేరుతో దళారులు, మీ బిఆర్ఎస్ నాయకులు కోట్ల రూపాయలు దండుకున్నారు తప్ప యాదవులకు మాత్రం ఒరిగిందేమీ లేదన్నారు చనిపోయిన ప్రతి గొర్రెకు ఇన్సూరెన్స్ కల్పిస్తామని చెప్పిన గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఒక్క గొర్రె కైనా ఇన్సూరెన్స్ ఇచ్చారని నిలదీశారు మరియు నియోజకవర్గంలో కొన్ని కులాలకు ఏసీ ఫంక్షనల్ నిర్మించి ఇచ్చారని యాదవులకు మాత్రం రేకుల షెడ్లే దిక్కు అయినాయి అన్నారు. మీ %ఎతీం% ప్రభుత్వ హయాంలో డి డి లు కట్టించుకొని వాటిని పక్క దారిపట్టించి గొర్రెలు ఇవ్వక మోసం చేసి అడ్డగోలుగా అవినీతి కి పాల్పడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే యాదవులపై చిత్త శుద్ధి తో గొర్రెల స్కిం పై జరిగిన అవినీతి విచారణ కు ఆదేశించి డిడి లు వాపస్ ఇప్పించి యాదవులను ఆదుకుదాన్నారు ఇప్పటికైనా తన అబద్దాలతో కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లుడు రాజకీయాలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సందబోయిన పరశురాం యాదవ్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు జయంత్ యాదవ్, %ంఎ% సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షులు నముండ్ల వినోద్, ఎగుర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# తొలిఅడుగు కథనంతో కాంట్రాక్టర్ దిద్దుబాటు చర్యలు

- తన తప్పును కప్పిపుచుకోవడానికి మరో తప్పు
- కాంట్రాక్టర్ తీసుకున్న పనేంటి ఆయన చేస్తున్న పనేంటి
- ఈ చర్యలు అధికారులకు ఎందుకు కన్పించడం లేదు
- ఏ ఇ ఈ పనులను ఎందుకు పర్యవేక్షించడం లేదు









తొలిఅడుగు, మణుగూరు, జూన్ 13 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలొని సాంబాయిగూడెం నుంచి పగిడేరు వెళ్లే రోడ్డు వర్షాలకు కొట్టుకుపోవడం జరిగింది. ఈ రోడ్డుపై వంతెన నిర్మాణానికి ప్రభుత్వం టెండర్ పిలిచారు. సదరు కాంట్రాక్టర్ గోతులు తీసి పిల్లరులు వేసి వదిలెయ్యడంతొ గత రెండు మూడు రోజుల క్రితం వర్షాలకు పక్కన నుంచి వెళ్ళడానికి ఏర్పాటు చేసిన సాధారణ రహదారి మట్టి మొత్తం తడిసి బురదమయం అయ్యింది. దాని వల్ల చిన్న వాహనాలు వెల్లడినికి చాలా ఇబందులు ఎదురు అవుతున్నాయి. అని గురువారం (12-06-2025) తొలిఅడుగు కథనం ప్రచారిస్తున్నారని తెలుసుకున్న కాంట్రాక్టర్ తన తప్పు ని కప్పిపుచుకోవడానికి వంతెన కోసం తీసిన గుంతలు, సగం వరకు నిర్మించిన పిల్లర్లను మొత్తం మట్టితో నింపేశాడు. పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగుతూ తనని ఎవ్వరు చూడటం లేదు అనే రకంగా వంతెన నిర్మాణం పక్కన పెట్టి మట్టితో చదును చేసాడు.తను పనేంటి చేస్తున్న పనేంటో అర్ధం కావడం లేదు. ఇలా ఇష్టం వచ్చినట్టు చేస్తుంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు ఈ కాంట్రాక్టర్ కు అధికారులే సహకరిస్తున్నారా? లేక అధికారులకు తెలియకుండా మభ్యపెట్టాలని చూస్తున్నాడా? అస్సలు మట్టి తొలడానికి తనకు ఎవ్వరు ఆదేశాలు ఇచ్చారు. ఆ మట్టి ఎక్కడి నుంచి తెచ్చారు. నిర్మించాల్సిన వంతెన ఎటు పోయింది. ఏ ఇ ఇటు వైపు పరివేక్షణకి ఎందుకు రావడం లేదు. ఇవ్వన్నీ పక్కన పెట్టితే ఆ పోసిన మట్టి అయినా చక్కగా ఉందా అంటే ఉన్నాదిపోయే ఉంచుకున్నదిపోయే అనే రకంగా తయ్యారు అయింది. రాత్రి వచ్చిన చిన్న చినుకులకే బురదమయం అయింది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని జాతీయ ఆదివాసి సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్ప రవికుమార్ దొర మండిపడ్డారు.

# ప్రైవేట్ పాఠశాలల .. పుస్తకాలు, యూనిఫాంల దోపిడీని అరికట్టండి

- అధిక ధరలను వసూళ్లు చేస్తున్న బుక్ స్టాల్స్ పై చర్యలు చేపట్టాలి
- జీఎస్టీ బిల్లులు ఇవ్వని ఆ బుక్ స్టాల్స్ పై కమర్షియల్
- అధికారులు దృష్టి సారించాలి
- పేరులోనే మెడికల్ షాప్... అమ్మేది మాత్రం నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు..
- ఔషధ నియంత్రణ అధికారుల రా.. ఇటు చూడరా..
- సామాజిక కార్యకర్త,న్యాయవాది కర్నె రవి



తొలిఅడుగు, మణుగూరు, జూన్ 13 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే ప్రతి సంవత్సరం లాగానే సబ్ డివిజన్ లో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు పుస్తకాలు, ఫీజులు, యూనిఫాంల పేరుతో తల్లిదండ్రులను అడ్డంగా దోపిడీ చేస్తున్నారని, వేలాది రూపాయలు అడ్డగోలుగా ముక్కుపిండి గుంజుతున్నారని,సామాజిక కార్యకర్త,న్యాయవాది కర్నె రవి అందోళన వ్యక్తం చేశారు. పుస్తకాలు, యూనిఫాం పేరుతో ఈ ఏడాది గతంలో ఎన్నడూలేని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు కొందరు బుక్ స్టాల్స్ యజమానులతో కుమ్మక్కైదోపిడీ చేస్తున్నారని, వీరిపై తక్షణమే చర్యలు చేపట్టి విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం ఆయన మండల తహసిల్దార్ అద్దంకి నరేష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రవి మాట్లాడుతూ పట్టణంలో ఔషధ దుకాణం పేరుతో లైసెన్స్ పొందిన ఆ యజమానులు ఔషధాలను విక్రయిస్తూనే, మరోవైపు పాఠ్యపుస్తకాలు, నోటు బుక్కులు విక్రయిస్తున్నారని, మండిపడ్డారు. ఔషధ దుకాణంలో పాఠ్యపుస్తకాలను ఎలా విక్రయిస్తారో ఔషధ నియంత్రణ అధికారులు సమాధానం చెప్పాలని నిలదీశారు. ఒక్కో విద్యార్థి నుంచి తరగతులను బట్టి రూ.3వేల నుంచి రూ.4వేలు వరకు పుస్తకాల కోసం, యూనిఫాంకు రూ.5 నుంచి రూ.6 వేలు వసూళ్లు చేస్తున్నారని, తీరా తల్లిదండ్రులు బిల్ అడిగితే కాలి పేపర్ పై రాసి ఇస్తూ ఏజెన్సీ ప్రజలను నిలువునా దోసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీఎస్టీ బిల్లును మాత్రం ఇవ్వకుండా విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రతి దుకాణ యజమాని జిఎస్టి బిల్లుతో వ్యాపారం చేస్తూ జీరో దందాకుతెర లేపుతున్నారని, దీనిపై తక్షణమే కమర్షియల్ టాక్స్ అధికారులు స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. మండలంలో ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడిని, బుక్ స్టాల్ యజమానుల ధన దహార్తినికి తహసిల్దార్ స్పందించి అడ్డు కట్ట వేయాలని ఆయన కోరారు. విద్యార్థుల తల్లి తండ్రుల బలహీనలతను ఆసరాగా తీసుకోని ప్రై వేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలు దోపిడీ చేస్తున్నారని, వీరిపై జిల్లా విద్యాశాఖ అధికారి, కమర్షియల్ టాక్స్ ఉన్నత అధికారులకు, ఆదాయపన్ను శాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కోరుతామని రవి పేర్కొన్నారు. అలాగే పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్న ఔషధ దుకాణం లైసెన్స్ ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలు అతిక్రమించిన దుకాణాలపై చర్యలు చేపట్టాలని కోరారు. మరి వైపు నిబంధనలు పాటించకుండా వ్యాపారాలుచేస్తూ వినియోగదారులకు జీఎస్టీ బిల్లులను ఇచ్చేందుకు నిరాకరిస్తున్న దుకాణాలపై బుక్ స్టాల్స్ పై కమర్షియల్ అధికారులు దృష్టి సారించాలని లేనిచో ఆ శాఖ ఉన్నత అధికారులకు పిర్యాదు చేస్తామని రవి పేర్కొన్నారు.

# కుందారం ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖాధికారి

తొలిఅడుగు, జనగాం, జూన్ 13 : జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ భోజన్న నేడు కుందారం ఉన్నత పాఠశాలను సందర్శించి, విద్యార్థుల నమోదు, విద్యార్థుల హాజరు గూర్చి, ఉచిత పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ ల గూర్చి వాకబు చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బిట్ల రవిశంకర్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ బి శ్రీనివాసాచారి, పి వెంకటేశ్వర్లు, డి రజిత, కె రమాదేవి, శ్రీనివాసాచారి, బి రాములు, ఎం సుధారాణి మరియు పాఠశాల సిబ్బంది ఆర్ సిద్ధార్థ లు పాల్గొన్నారు.



# కార్లు కొంటలేరు!

న్యూఢిల్లీ, తొలిఅడుగు, : దేశవ్యాప్తంగా ఆటోమొబైల్ షోరూంలు వెలవెలబోతున్నాయి. వ్యాపారాన్ని భారీగా విస్తరించాలనే ఉద్దేశంతో గల్లీకోక షోరూంలను నెలకొల్పిన ఆటోమొబైల్ సంస్థలు ప్రస్తుతం ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. ఒకవైపు నిర్వహణ ఖర్చులు అధికమవగా..మరోవైపు అమ్మకాలు పడిపోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి సంస్థలు. దేశవ్యాప్తంగా ఉన్న కారు డీలర్ల వద్ద రూ.51-52 వేల కోట్ల విలువైన కార్ల ఇన్వెంటరీ పేరుకుపోయింది. రిటైల్‌గా డిమాండ్ పడిపోవడం, మరోవైపు ధరలు ఇబ్బడిముబ్బడిగా పెంచేయడంతో కొనేవారు కరువయ్యారు. రోజుకొక కొత్త మాడల్‌ను మార్కెట్లోకి విడుదల చేస్తున్న ఆటోమొబైల్ దిగ్గజాలు..పాతవాటిని పట్టించుకోవడం లేదు.

దీనికోసం డీలర్ల ఎగబడి బుకింగ్ చేసుకొని కొనుగోలుదారులు ఆకట్టుకోవాలని అన్ని విధాలుగా ప్రయత్నిస్తుంటే వారికి మాత్రం నిరాశే ఎదురవుతున్నది. అమ్మకాలను పెంచుకోవడానికి ఆటోమొబైల్ సంస్థలు ఇబ్బడిముబ్బడిగా ఉత్పత్తి చేసి మార్కెట్లోకి విడుదల చేయడం కూడా నిల్వలు పెరగడానికి ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. సంఖ్యపరంగా చూస్తే స్వల్పంగా తగ్గినప్పటికీ విలువ పరంగా చూస్తే మాత్రం రికార్డు స్థాయికి చేరుకున్నది. దీంతో డీలర్ల ఆందోళన ఆకాశానికి చేరుకున్నది. గతేడాది దీపావళి సమయంలో ఇన్వెంటరీ స్టాక్ 40 నుంచి 45 రోజులు ఉండగా, గత నెలలో ఇది 34-38 రోజులకు తగ్గినప్పటికీ విలువ పరంగా చూస్తే మాత్రం భారీగా పెరిగింది.

ధరల పెరుగుదలే కారణం

ఆటోమొబైల్ సంస్థలు ఇబ్బడిముబ్బడిగా ధరలు పెంచడంతో కొనుగోళ్లు చేయడానికి కస్టమర్లు జంకుతున్నారు. గడిచిన ఏడాదికాలంలో వాహన ధరలు సుమారుగా 10 శాతం వరకు అధికమయ్యాయి. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు డాలర్-రుపీ ఎక్సేంజ్ రేట్ల కారణంగా చూపించి ధరలు పెంచాల్సి వస్తున్నదని సంస్థలు చెబుతున్నాయి. కానీ, ఈ నిర్ణయంతో సామాన్యుడిని కారును దూరం చేస్తున్నాయి. ఆటోమొబైల్ డీలర్ల అసోసియేషన్ సమాఖ్య(ఫాడా) ఇన్వెంటరీ స్థాయి గరిష్ఠ స్థాయికి చేరుకోవడం ఆందోళన కలిగిస్తున్నదని, ప్రస్తుతం ఇది 52-53 రోజుల స్థాయిలో ఉన్నదని, దీంతో డీలర్ల నిర్వహణ ఖర్చులు అధికమై తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొంది.

రిటైల్ అమ్మకాల దెబ్బ

దేశవ్యాప్తంగా రిటైల్ వాహన అమ్మకాలు అంతకంతకు పడిపోతున్నాయి. గతేడాదితో పోలిస్తే స్వల్పంగా పెరిగినప్పటికీ, గడిచిన ఎనిమిది నెలల్లో ఇదే కనిష్ఠ స్థాయి కావడం విశేషం. హెూల్‌సేల్ అమ్మకాలతో పోలిస్తే రిటైల్ సేల్స్ తగ్గాయని ఫాడా వెల్లడించింది. గత నెలలో 3,02,214 కార్లు అమ్ముడయ్యాయి. అంతక్రితం ఏడాది ఇదే నెలలో అమ్ముడైన దాంతో పోలిస్తే 3.14 శాతం తగ్గాయి. పెరుకుపోతున్న కార్ల నిల్వలపై డీలర్లు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కానీ, మారుతి, హ్యుందాయ్ ఉన్నతాధికారులు మాత్రం ఇన్వెంటరీలు ఆరోగ్యకరమైన స్థాయిలో ఉన్నాయని వ్యాఖ్యానిస్తున్నారు. మారుతి ఇన్వెంటరీ 35 రోజుల స్థాయిలో ఉన్నదని కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

కొన్ని మాడళ్లకు డిమాండ్


కొన్ని మాడళ్లను కొనుగోలు చేసేవారు కరువయ్యారు. కానీ, మరికొన్ని మాడళ్లకు మాత్రం డిమాండ్ అధికంగా ఉన్నది. వీటికోసం రెండు నుంచి మూడు నెలల వరకు వేచివుండే కస్టమర్లు ఉన్నారు. మారుతికి చెందిన ఎస్‌యూవీ బ్రెజ్జా, ఎర్టిగా, మహీంద్రా థార్, థార్ రోక్స్, స్కార్పియో-ఎన్ కోసం వేచిచూస్తున్నారు. మరోవైపు, ఇటీవలకాలంలో బ్యాంకులు కీలక వడ్డీరేట్లను తగ్గిస్తుండటం, ఆదాయ పన్ను ప్రయోజనాలతో భవిష్యత్తులో వాహనాలకు డిమాండ్ అధికంగా ఉంటుందని పలువురు ఆటోమొబై దిగ్గజ నిపుణులు అంచనావేస్తున్నారు. తక్కువ ఆదాయం కలిగిన వారికి కేంద్రం శు భవార్తను అందించడం, వరుసగా బ్యాంకులు వాహన రుణాలపై వడ్డీరేట్లను తగ్గిస్తుండటంతో ఈ ఏడాది రెండో అర్థభాగం నాటికి డిమాండ్ అధికంగా ఉండే అవకాశాలున్నాయి. %-% కపిల్ సింగ్, నోమురా గ్లోబల్ మార్కెట్ రీసర్చ్ హెడ్




# పెర్ ఫార్మెన్స్ కి కేరాఫ్ గా మారిన బ్యూటీ

తొలిఅడుగు, ఏనికైనా అదృష్టం ఉండాలి. నేను ఎప్పుడో పెట్టి పుట్టినట్లున్నా లేకుంటే పెర్ఫామెన్స్ కి స్కోప్ ఉన్న ప్రతి అవకాశం మా తలుపు తట్టడం ఏంటి అని వావ్ ఫ్యాక్టర్ ఫీల్ అవుతున్నారు మన మహానటి. ఇంతకీ ఇప్పుడు ఏమైంది? మహానటి నట విశ్వరూపం ఎలా ఉంటుందో మనకు పరిచయమే. కానీ నార్త్ ఆడియన్స్ కి పరిచయమైన వాళ్ళకు అయ్యం. కానీ నార్త్ ఆడియన్స్ కి పరిచయమైన వాళ్ళకు అయ్యం. కానీ వాళ్లకు త్వరలో రిలీజ్ అయ్యే అక్క సీరిస్ ఇంట్రడ్యూస్ చేస్తుందని అంటున్నారు కీర్తి సురేష్. అక్క వెబ్ సిరీస్ మీద ఆమెకున్న హోప్స్ అలాంటివి. ఇందులో లేడీ గ్యాంగ్ స్టర్ గా అనిపించబోతున్నారన్నది టాక్. ఇప్పటిదాకా చూసిన కీర్తి వేరు ఈ సిరీస్ తర్వాత నా మీద జనం ఏర్పరుచుకునే ఒపీనియన్ వేరు అంటున్నారు. అంత చాలెంజింగ్ గా ఉంటుంది ఈ క్యారెక్టర్. బాడీ లాంగ్వేజ్ కూడా స్పెషల్ గా ట్రై చేశానని చెబుతున్నారు కీర్తి. డిజైన్ చేసిన క్యారెక్టర్ చాలెంజింగ్ గా ఉన్న ప్రతిసారి మేకర్స్ కి ఫస్ట్ ఛాయిస్ గా నేను మాత్రమే గుర్తుకు రావడం నా అదృష్టం. వాళ్ళ నమ్మకాన్ని నిలబెడితే నెక్ట్స్ ఇంకో పదిమంది కొత్త తరహా కథలతో అప్రోచ్ అవుతారనే బాధ్యత ఫీల్ అవుతూ ఉంటానంటారు ఈ బ్యూటీ. సౌత్ నార్త్ అనే తేడా లేకుండా సినిమాలు చేస్తున్నారు మహానటి. భవిష్యత్తులోనూ ఏ ఒక్క భాషకో మీడియం కో పరిమితం కాదనుకుంటున్నది ఈ భామ ఇస్తున్న స్టేట్మెంట్. ఒకప్పుడు అమాయకంగా కనిపించే కీర్తి ఎంత మెచ్యూర్ గా మారిపోయారని నోరెళ్లబడుతున్నారు. ఈ మాటలన్నీ వింటున్న అమ్మడి ఫ్యాన్స్

# మీకు ఆ బాధ అక్కర్లేదు



తొలిఅడుగు, యూత్‌లో విపరీతమైన క్రేజ్ ఉన్న కథానాయికల్లో మలయాళ భామ మమితాబైజు ఒకరు. 2017లో మలయాళ సినిమా 'సర్వోపరి పాలకరన్' చిత్రంతో తెరంగేట్రం చేసి, ఓ డజను మలయాళ సినిమాల్లో నటించిన ఈ భామకు 'ప్రేమలు' సినిమా పెద్ద బ్రేక్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇటీవల ఫ్యాన్స్‌తో చిట్‌చాట్‌ని నిర్వహించింది మమితా. ఈ సందర్భంగా వాళ్లడిగిన ప్రశ్నలకు చలాకీగా సమాధానాలిచ్చింది. 'స్టార్‌లతో ఎందుకు నటించడం? నువ్వు పాటల్లో కనిపించి మాయమైతే మాకు నచ్చదు..' అని ఓ అభిమాని అడిగితే.. 'మీకు ఆ బాధ అక్కర్లేదు. అలాంటి పాత్రలు పొరపాటున కూడా చేయను. ప్రస్తుతం చేస్తున్న సినిమాలన్నీ నాకు మంచి పేరు తెచ్చేవే.' అని సమాధానమిచ్చింది మమిత. 'నిన్ను ప్యూర్ లవ్‌స్టోరీలో చూడాలనుంది.. చేయొచ్చుగా?' అని మరో అభిమాని అడిగితే.. 'ప్రదీప్ రంగనాథన్‌తో చేస్తున్న 'డ్యూడ్'తో మీ కోరిక తీరుతుందిలే..' అని జవాబిచ్చింది. 'స్వతహాగా మీకు ఎలాంటి కథలిష్టం?' అని ఇంకో అభిమాని అడిగితే.. 'మనం యూత్ కదా.. యూత్‌ఫుల్ లవ్‌స్టోరీలంటే ఇష్టం..' అని అందంగా నవ్వేసింది మమతా బైజు.



# 'కుబేరా' ప్రీ రిలీజ్ ఈవెంట్.. కొత్త డేట్ ఇదే.!

తొలిఅడుగు, శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'కుబేర' పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ %బూూ%, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ వేడుకను వాయిదా వేసిన విషయం తెలిసిందే. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరగడంతో ఈ వేడుకను వాయిదా వేసుకున్నారు మేకర్స్. తాజాగా ఈ వేడుకకి సంబంధించి కొత్త డేట్‌ని ప్రకటించారు. కుబేరా ప్రీ రిలీజ్ వేడుకను జూన్ 15న హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అలాగే ఈ మూవీ నుంచి రేపు ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది.

# అమీర్ సినిమా వద్దనుకున్నా!



తొలిఅడుగు, 90వ దశకంలో యువతరం కలల రాణిగా భాసిల్లింది కాజోల్. అనేక బ్లాక్‌బస్టర్ చిత్రాలు ఆమె ఖాతాలో ఉన్నాయి. ఈ సీనియర్ నటి తాజాగా 'మా' సినిమాతో ప్రేక్షకుల ముందుకురాబోతున్నది. మైథలాజికల్ హరర్ డ్రామాగా తెరకెక్కించారు. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో కాజోల్ ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. తాను తిరస్కరించిన కొన్ని చిత్రాలు బ్లాస్‌బస్టర్ హిట్స్‌గా నిలిచాయని, అయినా తాను పెద్దగా బాధపడలేదని చెప్పింది. ఈ సందర్భంగా అమీర్‌ఖాన్ క్లాసిక్ చిత్రం '3ఇడియట్స్' గురించి మాట్లాడింది. ఈ సినిమాలో తొలుత నాయికగా నన్నే అడిగారు. ఎందుకో తెలియదు కానీ వద్దనుకున్నా. ఆ సినిమా ఏ స్థాయిలో విజయం సాధించిందో అందరికి తెలిసిందే. '3 ఇడియట్స్' రిలీజ్ తర్వాత నా సన్నిహితులు నా నిర్ణయం తప్పని పదేపదే గుర్తు చేసేవారు. సినిమా వదులుకున్నందుకు నేనేమి బాధపడలేదు. చక్కటి ప్రతిభగల నటినే ఆ పాత్ర వరించింది. కొన్ని సినిమాలు కొందరికే రాసిపెట్టుంటాయి' అని కాజోల్ వ్యాఖ్యానించింది. భారతీయ సినిమాలో తొలిసారి 300కోట్లు సాధించిన చిత్రంగా '3ఇడియట్స్' చరిత్ర సృష్టించింది.

## కొత్త చరిత్ర సృష్టించిన కమిన్స్!



తొలిఅడుగు, లార్డ్స్‌లో జరుగుతున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 138 పరుగులకే ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ అద్భుత బౌలింగ్‌తో 6 వికెట్లు తీసి కొత్త చరిత్ర సృష్టించాడు. 148 ఏళ్ల టెస్ట్ చరిత్రలో లార్డ్స్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు తీసిన తొలి విదేశీ కెప్టెన్‌గా కమ్మిన్స్ నిలిచాడు. లార్డ్స్‌లో జరుగుతున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 138 పరుగులకే ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియన్ కెప్టెన్ పాట్ కమిన్స్ దెబ్బకు సౌతాఫ్రికా బ్యాటర్లు విలవిల్లాడిపోయారు. కమిన్స్ ఏకంగా 6 వికెట్లు పడగొట్టి కొత్త చరిత్ర లిఖించాడు. 148 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో మరెవరూ సాధించలేని రికార్డును కమిన్స్ నెలకొల్పాడు. మొదటి రోజు వియాన్ ముల్డర్ వికెట్ తీసిన పాట్ కమిన్స్, రెండవ రోజు మొదటి సెషన్‌లో దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా వికెట్ తీయడం ద్వారా తన వికెట్ల పంట పండించాడు. రెండవ సెషన్‌లో కమిన్స్ ఒకే ఓవర్‌లో కైల్ వెర్రెన్, మార్కో జాన్సెన్‌లను పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత 45 పరుగులు చేసిన వియాన్ ముల్డర్‌ను అవుట్ చేసి 5 వికెట్ల హాల్ సాధించాడు. ఇది అతని కెరీర్‌లో ఒక ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీయడం 14వ సారి. చివరికి కమిన్స్ ఇన్నింగ్స్ చివరి వికెట్ తీయడం ద్వారా మరో చరిత్ర సృష్టించాడు. కమిన్స్ తన ఆరో వికెట్‌గా చివర్లో కగిసో రబాడను అవుట్ చేశాడు. దీనితో అతను 68 టెస్ట్ మ్యాచ్‌లలో 126 ఇన్నింగ్స్‌లలో 300 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. కమ్మిన్స్ తొలి ఇన్నింగ్స్‌లో 18.1 ఓవర్లు బౌలింగ్ చేసి, కేవలం 28 పరుగులకు 6 వికెట్లు పడగొట్టాడు. 148 సంవత్సరాల టెస్ట్ క్రికెట్ చరిత్రలో ముఖ్యంగా లార్డ్స్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు తీసిన తొలి విదేశీ కెప్టెన్‌గా నిలిచాడు. గతంలో లార్డ్స్‌లో విదేశీ కెప్టెన్ చేసిన అత్యుత్తమ ప్రదర్శన రికార్డు న్యూజిలాండ్ స్పిన్నర్ డేనియల్ వెట్టోరి పేరిట ఉండేది. అతను 69 పరుగులకు 5 వికెట్లు పడగొట్టాడు. ఇది మాత్రమే కాదు, లార్డ్స్‌లో ఏ కెప్టెన్ చేసిన అత్యుత్తమ ప్రదర్శన రికార్డు కూడా ఇది. వెట్టోరి ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ బాబ్ విల్లీస్ రికార్డును బద్దలు కొట్టాడు. 1992లో భారత్‌పై జరిగిన ఇన్నింగ్స్‌లో విల్లీస్ 101 పరుగులకు 6 వికెట్లు పడగొట్టాడు

## న్యూజిలాండ్‌తో టీమిండియా సిరీస్..



తొలిఅడుగు, 2026 టీ20 ప్రపంచ కప్ కోసం ఇప్పటికే ప్రణాళికలు మొదలయ్యాయి. ఎందుకంటే ఈ టోర్నమెంట్ కు కేవలం ఏడు నెలల సమయం మాత్రమే మిగిలి ఉంది. దీంతో వరుసగా రెండో సారి పొట్టి ప్రపంచకప్ ను గెల్చుకోవడమే లక్ష్యంగా టీమిండియా ప్రణాళికలు రచిస్తోంది. ఐసీసీ టి20 ప్రపంచ కప్ వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలల్లో జరుగుతుంది. ఈ టోర్నమెంట్ కు భారతదేశంతో పాటు శ్రీలంక దేశాలు ఆతిథ్యం ఇస్తున్నాయి. కాబట్టి భారత జట్టు వరుసగా రెండవ టైటిల్ గెల్చుకునేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని క్రికెట్ అభిమానులు భావిస్తున్నారు. 2024లో వెస్టిండీస్, అమెరికాలో జరిగిన టీ20 ప్రపంచ కప్ ను టీమిండియా గెల్చుకుంది. ఇప్పుడు 2026 టి20 ప్రపంచ కప్ లోనూ అలాగే విజయకేతనం ఎగరవేయాలని భారత జట్టు భావిస్తోంది. ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ కోసం టీమిండియా ప్రత్యేక ప్రణాళికలు రచిస్తోంది. టీ20 ప్రపంచ కప్ కు ముందు టీం ఇండియా వైట్ బాల్ సిరీస్ ఆడనుంది. ఇందుకోసం న్యూజిలాండ్ జట్టు భారత పర్యటనకు రానుంది. ఈ సిరీస్ జనవరి 11 నుంచి జనవరి 30 మధ్య జరుగుతుంది. టూర్ లో భాగంగా ఇరు జట్ల మధ్య మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్ ల జరగనున్నాయి. టీ20 ప్రపంచ కప్ నకు ముందు ఈ సిరీస్ చాలా ప్రయోజనకరంగా ఉంటుందని టీమిండియా భావిస్తోంది. టీ20 ప్రపంచ కప్ 2026 ఫిబ్రవరి 8, 2026 నుంచి మార్చి 8, 2026 వరకు జరుగుతుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 20 జట్లు పాల్గొంటాయి. ఈ టోర్నమెంట్‌కు ముందు పటిష్టమైన న్యూజిలాండ్ జట్టుతో ఆడడం భారత జట్టుకు లాభిస్తుంది. ఈ సిరీస్ తర్వాత భారత జట్టు ఆటగాళ్ళు నేరుగా టీ20 ప్రపంచ కప్ లోకి ఆడనున్నారు. ప్రస్తుతం, భారత టీ20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం వహిస్తున్నారు. సూర్యకుమార్ యాదవ్ ఖ్రూా 2025 టోర్నమెంట్‌లో అద్భుతంగా రాణించాడు. కాబట్టి అతని నాయకత్వంలో వరుసగా రెండవసారి టైటిల్ గెలుచుకునే అవకాశం ఉంటుంది. మొదటిసారి, 20 జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటాయి. మొత్తం 55 మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. ఈసారి టీ20 ప్రపంచకప్ పోరు మరింత రసవత్తరంగా సాగనుందని తెలుస్తోంది. ఖ్రూా 2025 టోర్నమెంట్‌లో చాలా మంది యువ ఆటగాళ్లు మంచి ప్రదర్శన ఇచ్చారు. ఇందులో చాలా మందికి టీ20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్‌లో అవకాశం లభించవచ్చు.

## కుప్పకూలిన సౌతాఫ్రికా!





తొలిఅడుగు, లార్డ్స్ వేదికగా జరుగుతున్న ఔజ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 138 పరుగులకే ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా 212 పరుగులు చేసింది. ప్యాట్ కమిన్స్ 6 వికెట్లు తీసుకున్నాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో రబాడా 5 వికెట్లు తీశాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియాకు 74 పరుగుల ఆధిక్యం ఉంది. ఇంగ్లండ్‌లోని క్రికెట్ మక్కాగా పిలిచే లార్డ్స్ వేదికగా జరుగుతున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో కుప్పకూలింది. బుధవారం మొదలైన ఫైనల్‌లో టాస్ గెలిచిన సౌతాఫ్రికా కెప్టెన్ టెంబ బవుమా తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. ఆస్ట్రేలియాను ఫస్ట్ ఇన్నింగ్స్ బ్యాటింగ్‌కు ఆహ్వానించి.. వాళ్లను కేవలం 212 పరుగులకే ఆలౌట్ చేసిన సౌతాఫ్రికా మంచి స్టార్ట్ అందుకుందని అంతా అనుకున్నారు. ప్రొటీస్ బౌలర్ కగిసో రబడా ఐదు వికెట్ల హాల్‌తో చెలరేగాడు. కానీ, బౌలర్ల కష్టానికి సౌతాఫ్రికా బ్యాటర్లు సరైన ఫలితం ఇవ్వలేకపోయారు. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 138 పరుగులకే ఆలౌట్ అయ్యారు. ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఏకంగా 6 వికెట్లతో రెచ్చిపోయాడు. మిచెల్ స్టార్క్ 2, జోస్ హెజల్‌వుడ్ ఒక వికెట్ తీసుకున్నారు. ఇక సౌతాఫ్రికా బ్యాటర్లలో డేవిడ్ బెడింగ్‌హామ్ 111 బంతుల్లో 6 ఫోర్లతో 45 పరుగులు, కెప్టెన్ బవుమా 84 బంతుల్లో 4 ఫోర్లతో 36 పరుగులతో రాణించారు. వీళ్లిద్దరు మినహా మరే బ్యాటర్ కూడా ఆసీస్ బౌలర్ల ధాటికి ఎదురొడ్డి నిల్చోలేకపోయారు. ఆట రెండో రోజు రెండో సెషన్‌లోనే రెండు జట్ల తొలి ఇన్నింగ్స్‌లు ముగిశాయి. ప్రస్తుతం ఆస్ట్రేలియాకు 74 పరుగుల లీడ్ దక్కింది. మరి రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా మంచి బ్యాటింగ్ చేస్తే.. మ్యాచ్ వారి వైపే వెళ్లే అవకాశం ఉంది. దీంతో ఇక ఆస్ట్రేలియాకు రెండో డబ్ల్యూటీసీ టైటిల్ ఖాయం అని క్రికెట్ నిపుణులు అంటున్నారు. అలా కాకుండా సౌతాఫ్రికా బౌలర్లు రెచ్చిపోయి.. ఆస్ట్రేలియాను అతి తక్కువ స్కోర్‌కు ఆలౌట్ చేస్తే వారికి గెలిచే అవకాశం ఉంది. దాదాపు మూడో రోజు లేదా నాలుగో రోజు లంచ్ బ్రేక్ సమయానికి విజేత ఎవరో తేలే అవకాశం ఉంది.

## క్రిస్ గేల్ రికార్డు బద్దలుకొట్టిన కివీస్ ఓపెనర్

మన గళం అమెరికాలో జరుగుతున్న మేజర్ క్రికెట్ లీగ్-2025లో న్యూజిలాండ్ ఓపెనర్ ఫిన్ ఆలెన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. లీగ్‌లో సాన్ ఫ్రాన్సిస్కో యూనికార్న్స్ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్న ఆలెన్ శుక్రవారం వాషింగ్టన్ ఫ్రీడమ్‌తో జరిగిన మ్యాచ్‌లో 296 స్ట్రైక్ రేటుతో కేవలం 51 బంతుల్లో 151 పరుగులు చేశాడు. ఇందులో ఐదు ఫోర్లతో పాటు.. ఏకంగా 19 సిక్సులు బాదాడు. ఈ క్రమంలో అతడు పలు రికార్డులను బద్దలు కొట్టాడు. కేవలం 49 బంతుల్లోనే 150 పరుగుల స్కోర్ దాటి.. టి-20 క్రికెట్‌లో అత్యంత వేగంగా 150 పరుగుల స్కోర్ దాటిన క్రికెటర్‌గా రికార్డు సాధించాడు. 34 బంతుల్లోనే ఆలెన్ బాదిన శతకం టోర్నమెంట్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన సెంచరీ కావడం విశేషం. ఈ క్రమంలో అత్యంత వేగంగా సెంచరీ సాధించిన కివీ క్రికెటర్‌గా కూడా ఫిన్ అలెన్ నిలిచాడు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. కొన్ని నెలల క్రితం ఐపిఎల్ వేలంలో ఫిన్ ఆలెన్‌ని కూడా రూ.2కోట్ల బేస్ ధరకి వేలం వేశారు. కానీ, అతన్ని కొనుగోలు చేసేందుకు ఏ ఫ్రాంచైజీ ముందుకు రాలేదు. ఇప్పుడు అతని మేజర్ క్రికెట్ లీగ్‌లో సంచలనం సృష్టించాడు. అంతేకాక, ఇక టి-20 ఇన్నింగ్స్‌లో 19 సిక్సులు కొట్టి ఆలెన్ క్రిస్‌గేట్ రికార్డును బద్దలు కొట్టాడు. బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో గేల్ ఓ మ్యాచ్‌లో 18 సిక్సులు కొట్టాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. ఆలెన్ వీరోచిత ఇన్నింగ్స్‌తో యూనికార్న్స్ జట్టు 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 269 పరుగులు చేసింది. లీగ్ చరిత్రలో ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం.



భారీ లక్ష్య చేధనతో బరిలోకి దిగిన వాషింగ్టన్ ఫ్రీడమ్ 13.1 ఓవర్లలో 146 పరుగలకే ఆలౌట్ అయింది. దీంతో యూనికార్న్స్ 123 పరుగుల తేడాతో విజయం సాధించింది. లీగ్ చరిత్రలో ఇంత భారీ తేడాతో విజయం సాధించడం ఇదే తొలిసారి.

## సంచలన నిర్ణయంతో ముంబై ఇండియన్స్‌కు షాకిచ్చిన రషీద్ ఖాన్




తొలిఅడుగు, ఈ ఏడాది ఐపీఎల్‌లో రషీద్ ఖాన్ గుజరాత్ టైటాన్స్ జట్టులో కనిపించాడు. మొత్తం15 మ్యాచ్‌ల్లోనూ ఆడాడు. కానీ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. ఇప్పుడు పేలవమైన ఫామ్ కారణంగా సంచలన నిర్ణయం తీసుకున్నాడీ మిస్టరీ స్పిన్నర్. ఈ నిర్ణయంతో క్రికెట్ ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు.టీ20 క్రికెట్‌లో గొప్ప బౌలర్లలో ఒకరైన ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన రషీద్ ఖాన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఈ ఏడాది ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడిన రషీద్ ఖాన్ చాలా పేలవమైన ఆట తీరును ప్రదర్శించాడు. ముఖ్యంగా, ఐపీఎల్ చరిత్రలో ఒక సీజన్‌లో సగటున 9 కంటే ఎక్కువ పరుగులు ఇవ్వడం ఇదే తొలిసారి. అంతేకాకుండా, ఈసారి అతని బౌలింగ్ లో 33 సిక్సర్లు కూడా నమోదయ్యాయి. దీని ద్వారా, ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక సిక్సర్లు ఇచ్చిన బౌలర్‌గా రషీద్ ఖాన్ చెత్త రికార్డును మూట గట్టుకున్నాడు. ఈ ఏడాది ఐపీఎల్‌లో 15 మ్యాచ్‌లు ఆడిన రషీద్ ఖాన్ మొత్తం 330 బంతులు బౌలింగ్ చేశాడు. 514 పరుగులు సమర్పించుకున్నాడు. అంటే అతను ఓవర్‌కు సగటున 9.34 పరుగులు ఇచ్చి 9 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. ఈ పేలవమైన ఫామ్ కారణంగా, రషీద్ ఖాన్ కొంతకాలం క్రికెట్ నుంచి విరామం తీసుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలోనే ఈ సంవత్సరం మేజర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నుంచి తప్పుకున్నాడీ మిస్టరీ లెగ్ స్పిన్నర్. రషీద్ ఖాన్ మీజ లీగ్‌లో ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజ్ మీ× న్యూయార్క్ తరఫున ఆడాల్సి ఉంది. కానీ ఇప్పుడు, విశ్రాంతి కారణంగా, అతను టోర్నమెంట్ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నాడు. మేజర్ లీగ్ క్రికెట్ 2024లో మీ× న్యూయార్క్ తరఫున రషీద్ ఖాన్ అత్యుత్తమ బౌలర్‌గా నిలిచాడు. గత సంవత్సరం 6.15 ఎకానమీ రేటుతో 10 వికెట్లు పడగొట్టాడు. అయితే, ఈసారి విరామం కారణంగా తాను టోర్నమెంట్‌లో ఆడబోనని రషీద్ ఖాన్ మీ× న్యూయార్క్ ఫ్రాంచైజీకి తెలియజేశాడు. ప్రస్తుతం మేజర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌కు దూరంగా ఉన్న రషీద్ ఖాన్ ఎంతకాలంగా విరామం తీసుకుంటున్నాడో తెలియదు. అయితే, తన సుదీర్ఘ కెరీర్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ విరామం తీసుకున్నట్లు తెలిసింది. దీని ద్వారా, అతను తన మానసిక, శారీరక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించుకున్నాడని తెలుస్తోంది. రషీద్ ఖాన్ తో పాటు ఆఫ్ఘనిస్తాన్ కు చెందిన మరో క్రికెటర్ రహ్మతుల్లా ఒమర్ జాయ్ కూడా ఈ మేజర్ క్రికెట్ లీగ్ కు దూరంగా ఉండనున్నాడు.

## ఇదే మంచి అవకాశం



తొలిఅడుగు, ఇంగ్లండ్‌తో జరిగే ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో సత్తా చాటి టీమ్‌లో స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని టీమిండియా ప్రధాన కోచ్ గౌతం గంభీర్ యువ ఆటగాళ్లకు హితవు పలికాడు. సీనియర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ వంటి స్టార్ క్రికెటర్లు టెస్టులకు గుడ్‌బై చెప్పడంతో వారి స్థానాలను భర్తీ చేయాల్సిన పరిస్థితి జట్టుకు నెలకొందన్నాడు. ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటన యువ ఆటగాళ్ల సత్తాకు పరీక్షగా మారిందన్నాడు. అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గంభీర్ సూచించాడు. సీనియర్లు లేని లోటు జట్టుపై పడకుండా చూడాల్సిన బాధ్యత వీరిపై ఉందన్నాడు. ఏదైనా ప్రత్యేకంగా చేసి తమను తాము నిరూపించుకునేందుకు యువ క్రికెటర్లకు ఇదే మంచి తరుణమన్నాడు.ప్రస్తుతం టీమిండియా ఉన్న స్థితిని రెండు కోణాల్లో చూడొచ్చన్నాడు. మొదటిది.. ముగ్గురు సీనియర్ ఆటగాళ్లు లేకుండా బరిలోకి దిగుతున్నాం. రోహిత్, విరాట్, అశ్విన్‌లు లేకుండా ఆడుతున్న తొలి సిరీస్ ఇదేనని పేర్కొన్నాడు. వీరు లేని లోటు జట్టుపై తప్పక ఉంటుందన్నాడు. రెండో కోణం..దేశం కోసం ఏదైనా చేయడానికి యువ ఆటగాళ్ల చేతుల్లో అద్భుతమైన అవకాశం ఉంది. ప్రస్తుతం జట్టులో ఉన్న బృందంలో ఆకాంక్ష..అభిరుచి, ప్రత్యేకంగా ఏదైనా చేయాలనే నిబద్ధత ఉందని తాను భావిస్తున్నట్టు వివరించాడు. జట్టు ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని ఆటగాళ్లు త్యాగాలకు సిద్ధంగా ఉండాలన్నాడు. సర్వం ఒడ్డి పోరాడితే..ప్రతి సెషన్, ప్రతి గంట, ప్రతి బంతినీ చిరస్మరణీయంగా మలుచుకునే అవకాశం ఉంటుందన్నాడు. దాన్ని ఈ రోజు నుంచే ప్రారంభించండని సూచించాడు. దేశం కోసం ఆడటం కంటే పెద్ద గౌరవం మరొకటి ఉందన్నాడు. ఇంగ్లండ్‌తో సిరీస్ నేపథ్యంలో జట్టు ఆటగాళ్లకు గంభీర్ పలు కీలక సలహాలు, సూచనలు ఇచ్చాడు. వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ రానున్న సిరీస్‌లో మెరుగైన ప్రదర్శన చేసేలా ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు ప్రయత్నించాడు. టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్, వైస్ కెప్టెన్ రిషబ్ పంత్‌లతో కలిసి జట్టు సభ్యులతో గంభీర్ భేటి అయ్యాడు.

## ఫ్యామిలీ ఎమర్జెన్సీ.. ఇండియాకు తిరిగొచ్చిన గౌతం గంభీర్



తొలిఅడుగు, న్యూఢిల్లీ: టీమిండియా క్రికెట్ కోచ్ గౌతం గంభీర్.. ఇంగ్లండ్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చాడు. ఫ్యామిలీ ఎమర్జెన్సీ వల్ల అతను వచ్చినట్లు తెలుస్తోంది. జూన్ 20వ తేదీ నుంచి ఇంగ్లండ్‌తో అయిదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ప్రారంభం కావాల్సి ఉన్నది. గౌతం గంభీర్ తల్లికి గుండెపోటు వచ్చినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలిసింది. ఆమె ప్రస్తుతం ఐసీయూలో ఉన్నారు. అయితే వచ్చే వారం మళ్లీ గంభీర్ .. ఇంగ్లండ్‌కు వెళ్లే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## విమాన ప్రమాద మృతులకు సంతాపం.. లార్డ్స్‌లో నల్లరిబ్బన్లు ధరించిన క్రికెటర్లు



తొలిఅడుగు, అహ్మదాబాద్ విమాన ప్రమాదం పలు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. లండన్‌కు బయల్దేరిన విమానం టేకాఫ్ అయిన నిమిషాల్లోనే చెట్టును ఢీకొని.. సమీపంలోని వైద్య కళాశాల హాస్టల్ భవనంపై కూలింది. యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన ఈ ఘటనపై పలు దేశాల నాయకులు సంతాపం తెలియజేశారు. లార్డ్స్ మైదానంలో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడుతున్న ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా ఆటగాళ్లు సైతం సంతాపం తెలిపి.. నల్ల రిబ్బన్లు ధరించారు. గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ విమాన ప్రమాదం 241 మందిని పొట్టనబెట్టుకుంది. ఈ నేపథ్యంలో డబ్ల్యూటీసీ ఫైనల్ మూడో రోజు ఆసీస్, సఫారీ ఆటగాళ్లు మృతులకు సంతాపం తెలిపారు. తొలి సెషన్ ప్రారంభానికి ముందు ఇరుజట్ల ఆటగాళ్లు, స్టేడియంలోని ప్రేక్షకులు అందరూ నిల్చొని నిమిషం సేపు మౌనం పాటించారు. ఆ తర్వాత భుజానికి నల్ల రిబ్బన్లుకట్టుకొని మైదానంలోకి దిగారు దక్షిణాఫ్రికా ప్లేయర్లు. ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న భారత క్రికెటర్లు సైతం మృతుల కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. ఆతిథ్య జట్టుతో ఐదు టెస్టుల సిరీస్ ఆడనున్న టీమిండియా శుక్రవారం ఇంట్రా స్క్వాడ్‌తో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది.